


మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్,

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 303 | కర్నూలు | ఆదివారం నవంబర్30 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

## రైతన్నల్లారా.. సమస్యలన్నీ పరిష్కరిస్తాం: సీఎం చంద్రబాబు

అమరావతి, నవంబర్ 29(శ్రీచక్ర) : రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని.. ఇందుకు అనుగుణంగా 3 ప్రాంతీయ జోన్లు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. శనివారం నాడు మీడియాతో సీఎం ఇష్టాగోష్టి నిర్వహించారు. అభివృద్ధి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాకుండా అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. రాజధాని రైతులంతా ఇక ఒకే గొడుగు కిందకు రావాలని పిలుపునిచ్చారు. అమరావతి ప్రాంత అభివృద్ధి అసోసియేషన్ కింద అంతా ఒకే జేఏసీగా ఏర్పడితే వారితో సంప్రదిస్తూ అన్ని సమస్యలూ పరిష్కరిస్తామని తెలిపారు. రాజధాని రైతులు కోరిన క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు గురించి కేంద్ర ఆర్థిక మంత్రికి వివరించామని.. కేంద్రం చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారని తెలిపారు.రాష్ట్ర పరిధిలో ఉన్న సమస్యలన్నీ దశలవారీగా పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. పనుల కోసం ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లే రాజధాని రైతుల నుంచి సిబ్బంది డబ్బులడిగితే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. భూ త్యాగాలు చేసిన రైతుల సమస్యలు పరిష్కరించకుండా డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. సీఆర్డీఏ అధికారులు, సిబ్బందిపై వస్తున్న ఫిర్యాదులపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో అవినీతి నిర్మూలనకు ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. త్వరలోనే ఆ దిశగా కార్యచరణ రూపొందిస్తామని ప్రకటించారు. రైతు సమస్యల పరిష్కారంలో తొలుత కొంత గ్యాప్ వచ్చిందని.. అయితే తనతో సమావేశం తర్వాత అన్నింటిపైనా స్పష్టత వచ్చిందని వెల్లడించారు.రైతులు కూడా ఆనందంగా ఉన్నారన్నారు. రెండో దశ భూ సమీకరణ ఉపయోగాలపై రైతులకు వివరించినట్లు చెప్పారు. మునిస్పాలిటీగా అమరావతి మిగిలిపోకుండా మహానగరంగా అభివృద్ధి చెందితే



ఎలాంటి ఫలితాలు ఉంటాయో రైతులు అర్థం చేసుకున్నారన్నారు. త్రిసభ్య కమిటీ నిరంతరం రైతులతో సంప్రదింపులు జరుపుతోందన్నారు. రాజధాని అభివృద్ధి ఇక అన్ స్టాపబుల్ అని స్పష్టం చేశారు. రాజధాని చుట్టపక్కల ప్రాంతాల్లో లేఅవుట్లకు అనుమతుల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.కాగా.. టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌కు చేరుకున్న సీఎం.. ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అలాగే కొందరికి అక్కడికక్కడే పరిష్కారాలు చూపారు. భారీగా ప్రజలు తరలివచ్చారు. దీంతో ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా కార్యాలయ సిబ్బంది సీటింగ్ ఏర్పాటు చేశారు. సీఎం చంద్రబాబు ఎంతో ఓపిగ్గా ఒక్కొక్కరి వద్దకు వెళ్లి సమస్య తెలుసుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు.

## ఖర్గేను కలిసిన రాహుల్.. బిహార్ నేతలు హాజరు



న్యూఢిలీ(శ్రీచక్ర): ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ను ఆ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ శనివారంనాడు కలుసుకున్నారు. ఇటీవల జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ పరాజయంపై ఈ సమావేశంలో చర్చించినట్టు తెలుస్తోంది. బిహార్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కృష్ణ అల్లావరు, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ రామ్, అసెంబ్లీకి కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.బిహార్‌లో పార్టీ పరాజయంపై ఇటీవల కూడా ఇందిరాభవన్‌లో ఖర్గే, రాహుల్ గాంధీ సమావేశం ఏర్పాటు చేశారు. పార్టీ పరాజయానికి దారితీసిన పరిస్థితులపై ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులను అడిగి తెలుసుకున్నారు. మహిళలకు ఎన్డీయే రూ.10,000 ఇన్సెంటివ్ స్కీమ్‌ను ప్రకటించడం, బిహార్ కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు, టిక్కెట్ల పంపిణీలో జరిగిన జాప్యం వంటివి ఎన్నికల్లో పార్టీ పరాజయానికి కొన్ని కారణాలుగా అభ్యర్థులు అధిష్ఠానానికి విన్నవించినట్టు తెలుస్తోంది.బిహార్‌లో కాంగ్రెస్ పార్టీ 'మహాగఠ్‌బంధన్'లో భాగంగా 61 స్థానాల్లో తమ అభ్యర్థులను నిలబెట్టింది. అయితే కేవలం 6 సీట్లలోనే గెలుపొందింది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో 19 స్థానాలు గెలిచిన కాంగ్రెస్ ఈసారి రెండంకెల స్థాయి సీట్లు కూడా సంపాదించుకోలేక పోయింది. నాటి ఎన్నికల్లో 75 సీట్లు గెలిచిన మహాకూటమి భాగస్వామి పార్టీ ఆర్జేడీ సైతం ఈసారి కేవలం 25 స్థానాల్లోనే గెలిచింది. దీంతో మహాగఠ్‌బంధన్ కేవలం 35 సీట్లకే పరిమితమైంది.

## కర్నూలు రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు విచారం



అమరావతి, నవంబర్ 29(శ్రీచక్ర) : కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కోటేకల్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మరో ముగ్గరికి అత్యవసర వైద్య సహాయం అందించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇక.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ, రేంజ్ ఐజీలు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు. మృతి చెందిన ఐదుగురు కర్ణాటకలోని కోలార్ జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్టు సీఎం చంద్రబాబుకు అధికారులు తెలిపారు.మంత్రి అచ్చెన్నాయుడు ఆరా :కర్నూలు జిల్లా రోడ్డు ప్రమాదంపై మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆరా తీశారు. కోటేకల్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపైగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ఐదుగురు చనిపోవడం.. మృతుల్లో చిన్నారులు ఉండటంపై విచారం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారుల ను మంత్రి ఆదేశించారు. ప్రమాదంలో మృతి చెందిన వారికి సంతాపం తెలుపుతూ.. వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. ప్రయాణికులు ప్రయాణ సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రయాణికుల భద్రతా ప్రమాణాలపై కఠిన చర్యలు తీసుకునేలా అధికారులకు మరోసారి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. రోడ్లపై ప్రయాణికుల నిర్లక్ష్యానికి తావు లేకుండా పర్యవేక్షణ పెంచాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచనలు చేశారు.

**మంత్రుల దిగ్భ్రాంతి:** కర్నూలు రోడ్డు ప్రమాద ఘటనపై మంత్రులు టీజీ భరత్, నిమ్మల రామానాయుడుగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంపై అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

## పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో 10 కీలక బిల్లులు...

### డిసెంబర్ 1 నుంచి ప్రారంభం



న్యూఢిల్లీ:(శ్రీచక్ర) పార్లమెంటు శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 19వ తేదీ వరకూ ఈ సమావేశాలు జరుగుతాయి. సమావేశాలకు ముందు సంప్రదాయంగా నిర్వహించే అఖిలపక్ష సమావేశాన్ని ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ అఖిలపక్ష సమావేశం జరుగనుంది. పార్లమెంటు సమావేశాలు సజావుగా జరిగేలా సహకరించాలని కేంద్రం కోరనుంది. సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో కీలకమైన పౌర అణు ఇంధన రంగంలో ప్రైవేటు రంగానికి ఆహ్వానం పలికేందుకు ఉద్దేశించిన 'ది ఆటమిక్ ఎనర్జీ బిల్లు-2025'తో సహా 10 కీలక బిల్లులు సభ ముందుకు రానున్నాయి.పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న కీలకమైన బిల్లులలో 'ది ఆటకమిక్ ఎనర్జీ బిల్లు-2025'తో పాటు సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు (ఎస్ఎంసి)-2025, జాతీయ రహదారుల (సవరణ) బిల్లు, అర్బిట్రేషన్, కాన్సిలియేషన్ (సవరణ) బిల్లు, ఇన్సూరెన్స్ చట్ట (సవరణ) బిల్లు, ఇన్సాల్వెన్సీ, దివాలా కోడ్ (సవరణ) బిల్లు, కార్పొరేట్ చట్ట (సవరణ) బిల్లు, ది హైయర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లు-2025, ది మణిపూర్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (సవరణ) బిల్లు-2025, జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు-2025 ఉండనున్నాయి.సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా చట్టం-1992, డిపాజిటరీస్ చట్టం-1996, సెక్యూరిటీస్ కాంట్రాక్ట్స్ (నియంత్రణ) చట్టం-1956లను విలీనం చేసేందుకు 'సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు-2025'ను కేంద్రం తీసుకువస్తోంది. జాతీయ రహదారుల విస్తరణ, పొడిగింపుకోసం అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగంగా, అత్యంత పారదర్శకంగా జరిగేందుకు వీలుగా నేషనల్ హైవేస్ (సవరణ) బిల్లును తెస్తోంది. చేయని తప్పులకు కంపెనీ డైరెక్టర్లు బాధ్యులు అవుతున్నందున అవాంఛనీయ దర్యాప్తు, విచారణల నుంచి రక్షణ కల్పించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఆర్బిట్రేషన్, కాన్సిలేయేషన్ చట్ట సవరణ బిల్లును పార్లమెంటులో కేంద్రం ప్రవేశపెట్టనుంది. దీనిపై సూచనల కోసం కమిటీకి సిఫారసు చేసే అవకాశం ఉంది. కాగా, ది హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లుతో ఏకీకృత ఉన్నత విద్యా కమిషన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం కొత్త బిల్లు తీసుకురానుంది. కాగా, చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతాన్ని రాజ్యాంగంలోని 240వ అధికరణ పరిధిలోకి తెచ్చే బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడతారని అనుకున్నప్పటికీ అలాంటి ఆలోచన ఏదీ లేదని ఇటీవల కేంద్రం ప్రకటించింది.కాగా, ఈసారి పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పలు అంశాలను లేవనెత్తేందుకు విపక్షాలు కసరత్తు చేస్తున్నాయి. ప్రధానంగా ఎస్ఐఆర్ ఓటర్ల సవరణ జాబితా, అదానీ అంశం, ఢిల్లీ పొల్యూషన్ వంటి అంశాలను లేవనెత్తే అవకాశాలున్నాయి.




## ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్.. జాగ్రత్త సుమీ!

అమరావతి, నవంబరు29:(శ్రీచక్ర) నైరుతి బంగాళాఖాతం ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో దిత్వా తుఫాను ప్రభావం కొనసాగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. ప్రస్తుతానికి ఇది కారైకాల్‌కి 150 కిలోమీటర్లు, పుదుచ్చేరికి 280 కిలోమీటర్లు, చెన్నైకి 350 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతం అయిందని వెల్లడించారు. గడిచిన 6 గంటల్లో 8 కిలోమీటర్ల వేగంతో తుఫాను కదులుతుందని వివరించారు.ఉత్తర వాయవ్య దిశగా కదులుతున్న తుఫాను చెన్నైకి అతి సమీపానికి వస్తుందని వివరించారు. ఈరోజు రాత్రికి తుపాను 60కిలోమిటర్ల వరకు ప్రయాణిస్తుందని చెప్పుకొచ్చారు. తీరానికి సమాంతరంగా ప్రయాణిస్తూ ఆయా ప్రాంతాలపై ప్రభావం చూపుతుందని అన్నారు. మూడు రోజుల్లో ఏపీలో కొన్నిచోట్ల భారీ, మరికొన్ని చోట్ల అతి భారీ, ఇంకొన్ని చోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. రెండు రోజుల వరకు తుఫాను తీరం దాటే పరిస్థితి లేదని అన్నారు. తీరం దాటకుండానే తుఫాను క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు.రేపు(ఆదివారం)తెల్లవారుజామునకు తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తాంధ్ర తీరాలకు చేరుకునే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. తుఫాను ప్రభావంతో ఇవాళ(శనివారం) చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. తుఫాను ప్రభావం దృష్ట్యా మత్స్యకారులు వేటకు వెళ్లరాదని సూచించారు. ఇప్పటికే వేటకు వెళ్లిన మత్స్యకారులు తిరిగి రావాలని కోరారు. మూడు రోజులపాటు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లొద్దని సూచించారు

## మోడరన్ ఎస్.ఎస్.సి బిట్ బ్యాంక్ విడుదల చేసిన ఆర్డీవో అఖిల

రామచంద్రపురం, నవంబర్ 29( శ్రీచక్ర)మోడరన్ విద్యాసంస్థలు ప్రతీ సంవత్సరం టెన్త్ విద్యార్థులకు ఉచితంగా అందజేస్తున్న ఎస్.ఎస్. సి. బిట్ బ్యాంక్ బుక్స్ ని శుక్రవారం రామచంద్రపురం ఆర్డీఓ డి. అఖిల విడుదల చేసారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి రావు తొలికాపీని కొత్తపేట ఆర్డీఓ పి.శ్రీకర్ కి అందజేసారు. అనంతరం జి. వి. రావు మాట్లాడుతూ టెన్త్ పబ్లిక్ పరీక్షలల్లో అత్యుత్తమ మార్కుల సాధనకు, ఉత్తీర్ణత శాతాన్ని మెరుగుపరచడానికి ఈ బుక్స్ ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. ప్రతి విద్యా సంవత్సరం సుమారు 2000 పుస్తకాలను ఉచితంగా టెన్త్ క్లాస్ విద్యార్థులకు అందజేస్తున్నామన్నారు. అనంతరం ఆర్డీవో డి. అఖిల మాట్లాడుతూ టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఉపకరించేలా ఈ పుస్తకాన్ని ఉచితంగా అందజేస్తున్న జి. వి. రావు అభినందనీయులని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మోడరన్ జి.ఆర్. ని. జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్ పాల్గొన్నారు.



## కాజులూరు డిప్యూటీ ఎంపీడీవో గా ముద్రగడ సత్యనారాయణమూర్తి

కాజులూరు, నవంబర్ 29(శ్రీచక్ర)కాజులూరు డిప్యూటీ ఎంపీడీవోగా ముద్రగడ సత్యనారాయణమూర్తి (చంటి)ని నియమిస్తూ కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో కే .గంగవరం మండలం కూళ్ల పంచాయతీకి గ్రేడ్ వన్ సెక్రటరీగా ఇప్పటివరకు విధులు నిర్వహించిన సత్యనారాయణ మూర్తి కాజులూరు మండలంలో గ్రామ వార్డు సచివాలయాలకు డిప్యూటీ ఎంపీడీవో గా కొనసాగునున్నారు. చంటి కే. గంగవరం మండలంలో గంగవరం, కూళ్ల ,ఊడిమూడి ,తామరపల్లి, కోటిపల్లి గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శిగా పనిచేశారు.అలాగే కే. గంగవరం మండలంలో పంచాయతీ కార్యదర్శులకు అధ్యక్షునిగా పనిచేసి, ప్రస్తుతం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్నారు.



# సంపాదకీయం

## కన్నడలో కుర్చీలాట..

కర్ణాటక రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. మొన్నటిదా కా అధిష్ఠానం మాటకు కట్టుబడి ఉన్నామని అటు సీఎం సిద్ధరామయ్య.. ఇటు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ గంభీరంగా పేర్కొన్నప్పటికీ లోలోపల మాత్రం ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. హైకమాండ్ మాటకు కట్టుబడి ఉన్నానని పేర్కొన్న డీకే శివ కుమార్ తాజాగా తన 'ఎక్స్' ఖాతాలో 'ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడ మే ప్రపంచంలో పెద్ద శక్తి' అని ట్వీట్ చేశారు. దీనికి కౌంటర్‌గా సిద్ధరామయ్య.. 'మేము కర్ణాటకకు ఇచ్చిన మాట కేవలం నినాదం కాదు.. అదే మాకు సర్వస్వం' అని ట్వీట్ చేశారుఈ పరిణామాల నేపథ్యంలోనే కన్నడ రాజకీయం ఢిల్లీకి మారింది. 2023లో కర్ణాటకకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మెజార్టీకి మించి 23 సీట్లు అధికంగా సాధించి కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చింది. కర్ణాటకలో కాంగ్రెస్ విజయానికి సిద్ధరామయ్యతో పాటు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడైన డీకే శివకుమార్ శక్తికి మించి పనిచేశారు. దీంతో ఐదేళ్ల పాలనలో రెండున్నరేళ్లు పూర్తి కాగానే అధికార మార్పిడి జరగాలని ఒప్పందం కుదిరింది. ఒప్పందం మేరకు సిద్ధరామయ్య ఈ ఏడాది నవంబర్ వరకు ముఖ్యమంత్రిగా కొనసాగి ఆ తర్వాత సీఎం పగ్గాలను డీకేకు అప్పగించాలికానీ సిద్ధరామయ్య పార్టీ కేంద్ర నాయకత్వంతో భేటీ అయ్యి ఐదేళ్లు తానే సీఎంగా ఉండేలా అనుమతులు తెచ్చుకోవడంలో తన వంతు ప్రయత్నాలు కొనసాగిస్తూ వచ్చారు. ఇదే సమయంలో డిప్యూ టీ సీఎంగా ఉన్న డీకే శివకుమార్ కూడా సీఎం కుర్చీని వదులుకునేందుకు సిద్ధంగా లేరనిపించింది. నిజానికి కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంలో డీకే పాత్ర మరువలేనిది. రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిగా అన్ని వర్గాలను కలుపుకుని పోయి సమన్వయంతో వ్యవహరించి పార్టీని విజయపథంలో నడిపించారు. అయితే అపార పరిపాలన అనుభవం కలిగిన సిద్ధరామయ్యకే సీఎం పదవి ఇచ్చేందుకు అధిష్ఠానం మొగ్గుచూపింది. హైకమాండ్ ఆదేశాలను తాను శిరసావహిస్తానని డీకే చెప్పడంతో సమస్య చల్లబడినట్లుగా అనిపించింది. ఈ నవంబర్ 20తో కర్ణాటకలో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి రెండున్నరేళ్లు పూర్తి కావడంతో అధికార మార్పిడి అంశం మరోసారి తెరమీదకు వచ్చింది. శివకుమార్‌ను పొలిటికల్ మాస్టర్ మైండ్‌గా అభివర్ణించినప్పటికీ.. పాలన విషయంలో సిద్ధరామయ్య ఒక మెట్టు ముందు ఉంటారు. జనతాదళ్ నుంచి బహిష్కరణకు గురై 2006లో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న సిద్ధరామయ్య పార్టీలో అగ్రస్థానానికి చేరుకున్నారు. ముఖ్యమంత్రి పీఠం కోసం సిద్ధరామయ్య , డీకే శివకుమార్ మధ్య పోరు కొనసాగుతుండగా ఉప ముఖ్యమంత్రికి పదోన్నతి కల్పించాలని కోరేందుకు ఆయన మద్దతుదారులు ఢిల్లీకి క్యూ కడుతున్నారు. కాగా పార్టీ అధిష్టానం నిర్ణయిస్తే ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతానని సిద్ధరామయ్య సోమవారం వెల్లడించారు. ఇప్పటికే ఢిల్లీలో మకాం వేసిన కొందరు ఎమ్మెల్యేలకు అదనంగా డీకే శిబిరానికి చెందిన మరో ఆరుగురు ఎమ్మెల్యేలు సోమవారం ఢిల్లీ చేరుకోగా మరికొందరు కూడా హస్తిన బాట పట్టనున్నట్లు తెలుస్తోంది. కాగా నాయకత్వ మార్పుపై పార్టీ అధిష్ఠానం తుది నిర్ణయం తీసుకుంటుందని, దాన్ని తనతోపాటు డిప్యూటీ సీఎం కూడా అంగీకరించక తప్పదని సిద్ధరామయ్య విలేకరులకు చెప్పారు. పార్టీ అధిష్ఠానం నిర్ణయానికి వేము కట్టుబడి ఉంటాం.నవంబర్ 20వ తేదీతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లు పూర్తి కావడంతో ముఖ్యమంత్రి మార్పు జరగవచ్చని జోరుగా ఊహాగానాలు సాగుతున్నాయి. మరోవైపు తాను కూడా ముఖ్యమంత్రి రేసులో ఉన్నానంటూ మాజీ కేపీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర హోం మంత్రి జీ పరమేశ్వర ప్రకటించడం కలకలం రేపుతోంది.ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాటలు తనకు వేద వాక్యం లాంటివని శివకుమార్ సోమవారం వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు గురించి జోరుగా ఊహాగానాలు సాగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయిస్తే తాను ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతానని, అధిష్టానం తీసుకునే ఏ నిర్ణయానికైనా తాను, డీకే శివకుమార్ కట్టుబడి ఉండాల్సి ఉంటుందని సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలపై సోమవారం విలేకరులు ప్రశ్నించినపుడు తాను కూడా ముఖ్యమంత్రి ప్రకటనతో ఏకీభవిస్తున్నానని డీకే చెప్పారు. 2013లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడంతో పాటు సీఎంగా ఐదేళ్ల పాటు ప్రభుత్వాన్ని సమర్థంగా నడిపించారు. ఇటు సిద్ధూ.. అటు డీకేల్లో ఉన్న ప్రత్యేక లక్షణాలే ఇవాళ హైకమాండ్‌కు సీఎం మార్పు తలనొప్పిగా మారిపోయింది. 2006లో బీజేపీ సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి.పాలనా ఒప్పందంలో భాగంగా రెండున్నరేళ్లు పూర్తయిన తర్వాత జేడీఎస్ అధినేత కుమారస్వామి అయిష్టంగానే సీఎం పదవి నుంచి తప్పుకొని ఆ బాధ్యతలు బీఎస్ యడ్యూరప్పకు అప్పగించారు. ప్రస్తుతానికి సీఎం సిద్ధరామయ్య పదవికి ఎలాంటి ముప్పు లేదని తెలుస్తోంది. కర్ణాటక రాష్టంలో ఓబీసీలదే రాజ్యమని కాంగ్రెస్ అధిష్ఠానానికి తెలుసని నివేదికలు చెబుతున్నాయి ఆయనకు అహింద వర్గంతో పాటు పార్టీలోని 100 మందికి పైగా ఎమ్మెల్యేల మద్దతు ఉంది.

# అభివృద్ధి పనుల్లో జాప్యం తగదు

**నగరపాలక అధికారుల సమీక్షలో మంత్రి టీజీ భరత్**
**రహదారుల విస్తరణ పనులు మరింత వేగవంతం చేయండి**
**పిపిపి పద్ధతిలో ఎగ్జిబిషన్ గ్రౌండ్ అభివృద్ధికి ప్రతిపాదనలు**





కర్నూలు, నవంబర్ 28 (శ్రీచక్ర) : నగరంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, టెండర్ల ద్వారా పనులు పొందినప్పటికీ ప్రారంభించని గుత్తేదారులపై తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ. భరత్ అధికారులకు ఆదేశించారు. శనివారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోనినగరపాలకసమావేశభవనంలోకమిషనర్ పి.విశ్వనాథ్ తో కలిసి నగరపాలక అధికారులతో సమావేశం నిర్వహించారు. ముందుగా ఎగ్జిబిషన్ గ్రౌండ్, సంబర్ స్టోరేజ్ ట్యాంకు సమీపం లోని 129 ఎకరాల్లో పిపిపి ప్రాజెక్టుల ద్వారా నగర ప్రజలకు అధునాతన సౌకర్యాలు, కార్పొరేషన్‌కి ఆదాయం వచ్చేలా రూపకల్పన చేసిన ప్రతిపాదనలను పవర్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రికి ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజ్మెంట్ లిమిటెడ్ ప్రతినిధులు వివరించారు. తాగునీటి సరఫరా మెరుగు దలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలను పరిశీలించాలని మంత్రి సూచించారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, గుత్తేదారుల సమస్యలు పరిష్కరిస్తూనే ఉన్నప్పటికీ జాప్యం జరుగుతుండటంపై అసహనం వ్యక్తం చేశారు. అలసత్వం వహిస్తున్న గుత్తేదారులపై చర్యలు తీసుకోవడంలో ఉదాసీనత తగదని హితవు పలికారు. ఇతర శాఖలతో సమన్వయం పెంచుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలని, కల్లూరు దర్వాజ వద్ద బ్రిడ్జి పునర్నిర్మాణా నికి ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. కార్పొరేషన్ ఆదాయం పెంపునకు కృషి చేయాలని, ఎల్ఆర్‌యస్, బిపియస్ పథకాలను ప్రచారం చేయాలని సూచించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. నగరాన్ని స్మార్ట్ సిటిగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, నగర అభివృద్ధి విషయంలో ఏ అవకాశాన్నీ వదలకుండా ప్రగతిని సాధించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. పిపిపి పద్ధతిలో ఎగ్జిబిషన్ గ్రౌండ్‌ను ఆకర్షణీయంగా, అధునాతన సాంకేతిక అంశాలతో ఆహ్లాదకర వాతావరణంగా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. సంబర్ స్టోరేజ్ ట్యాంకు సమీపం లోని 129 ఎకరాల అభివృద్ధికి ఐకానిక్ టవర్, భవన సముదా యాల ఏర్పాటు వంటి అంశాలతో మాస్టర్ ప్లాన్ రూపొందించి నట్లు వివరించారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ ఎన్.చిన్న రాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఇంచార్జ్ సీపీ బి.వెంకటరమణ, ఆర్ఓ జునైద్, ఎంఈ మనోహర్ రెడ్డి, ఏపీయస్‌పిడిసిఎల్ ఎస్ఈ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



మంత్రాలయం , నవంబర్ 29,(శ్రీచక్ర) : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని మంచాల సొసైటీ చైర్మన్ ఎన్ రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం టిడిపి ఇన్చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు, మండల పరిధిలోని సింగరాజన్నహల్లి గ్రామంలో టిడిపి మండల అధ్యక్షులు ఎస్ఎం గోపాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసినరైతన్న మీకోసం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు ముఖాలలో ఆనందం చూడడమే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు .అనంతరంప్రతి రైతు ఇంటికి వెళ్లి అన్నదాత సుఖీభవ కరపత్రాలను అందజేసి సమస్యలను తెలుసుకొని ప్రభుత్వ పథకాలపై అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ఎన్. రాజారెడ్డి ,వగురూరు పవన్, జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేష్, మాజీ జడ్పీటీసీ .ఆర్ లక్ష్మయ్య,కల్లుదేవకుంట సొసైటీ డైరెక్టర్ లక్ష్మన్న, మంచాల సొసైటీ చేపల నాగేష్, వేమిరెడ్డి, చంద్ర,నరసింహ,మరియు యూనిట్,బూత్ ఇంచార్జ్ లు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిసెంబర్ 5 వ తేదీన మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ నిర్వహణ

**ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు మధ్య బంధం బలపరచడమే మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ ముఖ్య ఉద్దేశ్యం:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



కర్నూలు, నవంబర్ 29 (శ్రీచక్ర): ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ 5 వ తేదీన మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ ను నిర్వహించడం జరుగుతోందని, మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ కు విద్యార్థులు, తల్లితండ్రులు హాజరై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో మెగా పీటీఎం(పేరెంట్ టీచర్స్ మీటింగ్) 3.0అంశంపై జిల్లా కలెక్టర్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ 3.0 డిసెంబర్ 5 వ తేదీన ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలు అన్నీ కలిపి మొత్తం 1468పాఠశాలలు,జూనియర్‌కళాశాలల్లో జరగబోతుందన్నారు. ... ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులను, తల్లి తండ్రులను , పూర్వ విద్యార్థులను, సామాజిక కార్యకర్తలకు, దాతలను ఆహ్వానిస్తున్నామన్నారు... ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు మధ్య బంధం బలపరచడమే మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు...ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడే వేదిక ఈ కార్యక్రమం అని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారు, వారి మానసిక వికాసం ఎలా ఉంది, ఎక్కడ బలహీనంగా ఉన్నారు, స్పోర్ట్స్ లో ఎలా ఉన్నారు, ఏ విషయాలలో బాగా సపోర్ట్ చేస్తే పైకి వచ్చే అవకాశం ఉంటుందనే విషయాలను ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు తెలియచేయడంతో పాటు విద్యార్థులకు సంబంధించిన విషయాలను తల్లితండ్రుల నుండి తెలుసుకుని పరస్పరం విద్యాభివృద్ధి కి కృషి చేసే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. విద్యార్థుల ప్రగతి, ప్రవర్తనపై చర్చ జరుగుతుందన్నారు. తల్లిదండ్రులకు హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను అందచేసి విద్యార్థుల హాజరు, మార్కులు, ఆరోగ్య వివరాలను అందచేయడం జరుగుతుందన్నారు. స్పోర్ట్స్, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన లు ఉంటాయని, కిట్ కు, సైన్స్ ప్రాజెక్టుల వంటి ఎగ్జిబిషన్ ల ప్రదర్శనలు ఉంటాయన్నారు.. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తారని కలెక్టర్ తెలిపారు. కార్యక్ర మ నిర్వహణకు 13 రకాల కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.డిసెంబర్ 5 వ తేదిన ఉదయం 9 గంటలకు మెగా పేరెంట్స్ టీచర్ సమావేశం ప్రారంభమ వుతుందన్నారు. ఈ సందర్భంగా అమ్మాయిలు సెల్ఫ్ డిఫెన్స్ ఎలా చేసుకోవాలనే అంశం మీద అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో డ్రాప్ ఔట్ శాతం ఎక్కువగా ఉందని, వాటిని తగ్గించేందుకు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లితండ్రులతో మాట్లాడి డ్రాప్ ఔట్ శాతం తగ్గించాలని సూచించమన్నారు. అదే విధంగా బాల్య వివాహాలు చేస్తే ఎటువంటి సమస్యలు తలెత్తుతాయి అనే విషయాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించామన్నారు. ముఖ్యంగా 7, 8, 9 వ తరగతి విద్యార్థులకు బాల్య వివాహాల పై, సెల్ఫ్ డిఫెన్స్, గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ ల మీద పూర్తిస్థాయిలో అవగాహన కల్పిం చాలని హెడ్ మాస్టర్ లకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.. ప్రతి పాఠశాలల్లో ఒక మహిళా ఉపాధ్యాయు రాలిని నోడల్ అధికారిగా నియమించాలని, ఇళ్లలో పిల్లలకు పెళ్లి విషయం గురించి చర్చిస్తున్నట్లయితే, ఆ విషయాన్ని నోడల్ అధికారికి చెప్పే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు .. డ్రాప్ ఔట్ తగ్గడంతో పాటు 10 వ తరగతి ఉత్తీర్ణత శాతం పెంచే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.. డిసెంబర్ 5వ తేదీ నాటికి పదవ తరగతి సిలబస్ పూర్తి అవగానే 10 వతరగతిఉత్తీర్ణతశాతంపెంచే విధంగా 100 రోజుల ప్రణాళికలు అమలు చేస్తున్నామన్నారు. 10 వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, సాయంత్రం సమయంలో స్నాక్స్ ఏర్పాటు చేసి,ఎక్కువసేపుఉండే విధంగాచర్యలు తీసుకుంటున్నామనికలెక్టర్‌వివరించారు..అంతకు ముందు కలెక్టర్ ఎమ్ఈఓ, హెడ్ మాస్టర్ లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ ను విజయవంతం చేయాలని దిశా నిర్దేశం చేశారు. ప్రెస్ కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్, సమగ్ర శిక్ష పిఓ లోక్ నాథ్ పాల్గొన్నారు...

# ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను ఎప్పటికప్పుడు త్వరితగతిన పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ మరియు కమిటీ చైర్‌పర్సన్ డా. ఎస్. వెంకటేశ్వర్



తిరుపతి,నవంబర్ 29(శ్రీచక్ర) :జిల్లాలో ఎస్సీ, ఎస్టీల కు సంబంధించిన సమస్యల పట్ల స్వయంగా తనిఖీ చేసి తక్షణమే పరిష్కారం చూపుతూ నిరంతర పర్యవేక్షణ ఉండాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ చైర్‌పర్సన్ డా. ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు.శనివారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు కమిటీ చైర్మన్ దగ్గు మళ్ల ప్రసాద్ రావు ఎస్పీ సుబ్బరాయుడు,డిఆర్ఓ నరసింహులు,సత్యవేడు, సూళ్లూరుపేట ఎమ్మెల్యేలు ఆదిమూలం,నెలవల విజయశ్రీ, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తిలతో కలిసి సమావేశం జరిగింది.చిత్తూరు పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ... ప్రధానంగా దీర్ఘకాలిక సమస్యకు తక్షణమే పరిష్కార మార్గాలను చూపడంతో పాటు,..అధికారులు చిత్తశుద్ధితో తమ కర్తవ్యాన్ని నిర్వర్తించి, పేదలకు అండగా ఉండాలని తెలిపారు. అధికారులు అంకిత భావంతో పని చేసి, ప్రభుత్వ లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులకు సూచనలు తెలిపారు..జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ప్రవేశపెట్టి సమీక్షించిన ప్రతి అంశానికి త్వరితగతిన పరిష్కార మార్గాలను చూపాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారం చూపేలా న్యాయం చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం ద్వారా లబ్ధిదారులకు గృహాలు మంజూరు పై దృష్టి పెట్టి వారికి గృహాలను మంజూరు చేయాలని హౌసింగ్ డిపార్ట్మెంట్ వారి నీ ఆదేశించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,గత సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై ఆయా శాఖల సమాధానాలను పరిశీలించిన అనంతరం,జాప్యం జరిగిన అంశాలపై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పెండింగ్‌లో ఉన్న అట్రాసిటీ కేసులు త్వరితంగా పరిష్కారమయ్యేలా కృషి చేయాలని కోరారు.ఎస్సీ,ఎస్టీ వర్గాల ఇళ్లకు సంబంధించి పట్టాలు మంజూరు,భూ సమస్యలు డాక్టర్ బి బిఆర్ అంబేద్కర్ భవనం నిర్మాణం వంటి సమస్యలపై కమిటీ సభ్యులు విన్నవించుకోగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.అంబేద్కర్ భవనం నిర్మాణం కోసం స్థలం కేటాయింపు విషయంలో పనులను పూర్తి చేయాలని తెలిపారు.ఎస్సీ,ఎస్టీ ల గ్రీవెన్స్ కింద వచ్చే సంవత్సరం పరిశీలించి త్వరలో కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కారం ద్వారా సమస్యలకు సంబంధించిన ప్రత్యేక సమావేశం కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.గత సమావేశంలో కమిటీ సభ్యులు గుర్తింపు కార్డుల కోసం ఎన్నవించుకోగ ఈ సమావేశంలో వారికి గుర్తింపు కార్డులను జిల్లా కలెక్టర్ అందజేశారు.ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం ద్వారా లబ్ధిదారులకు గృహాలు మంజూరు సంబంధించిన స్థలాన్ని గుర్తించడం,మంజూరు చేయడం వంటి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి గృహాలను మంజూరు చేయాలని హౌసింగ్ డిపార్ట్మెంట్ వారి నీ ఆదేశించారు.ఎస్పీ మాట్లాడుతూ..జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ,ఎస్టీల సమస్యల పై పరిష్కార దిశగా కృషి చేయాలి అని తెలిపారు.ఎస్సీ ఎస్టీల అట్రాసిటీ తదితర కేసులను జాప్యం లేకుండా సంబంధిత అధికారులు సీరియస్ గా తీసుకొని పరిష్కరించేలా చూడాలని తెలిపారు.జిల్లాలోని మండల స్థాయి,జిల్లా స్థాయిలో లాండ్ ఆర్డర్ పాటిస్తూ కేసుల విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని శాఖవారిని ఆదేశించారు.కమిటీ సభ్యులు అట్రా సిటీ కేసులకు సంబంధించి ఎస్పి గారికి విన్నవించుకోక వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి సంబంధిత బాధితులకు న్యాయం చేస్తానని తెలిపారు.సత్యవేడు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సత్యవేడు నియోజకవర్గం లోని పలు ఎస్సీ, ఎస్టీ లకు సంబంధించిన సమస్యలపై వివరిస్తూ..త్వరితగతన సమస్యల పరిష్కారానికి సంబంధిత డివిజన్ స్థాయి,జిల్లా స్థాయి అధికారులు దృష్టి పెట్టాలని తెలిపారు.సూళ్లూరుపేట ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తమ నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ చెందిన భూములు,ఇళ్ల పట్టాలు వంటి సమస్యలపై వివరిస్తూ అందరికీ న్యాయం జరిగేలా పరిష్కారం చూపాలని తెలిపారు.ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ..ఎస్సీ ఎస్టీ కు సంబంధించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన నిర్మాణం కోసం స్థల సేకరణ కు పనులను పూర్తి చేయాలని అన్నారు.ప్రధానమంత్రి ఆవాస యోజన కింద గృహాల మంజూరు విషయాలలో గృహ నిర్మాణ శాఖ వారు అర్హతను పట్టి మంజూరు చేయాలని తెలిపారు.సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ కమిటీ సభ్యుల దగ్గర నుంచి ఆర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి,డీఎస్పీలు, తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డీఓ లు కుమార్ రెడ్డి,డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, డీవీఎంసి సభ్యులు, జిల్లా అధికారులు, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు పారదర్శక పాలన అందించడంలో ఆర్టిఐ చట్టంది కీలకపాత్ర




కర్నూలు, నవంబర్ 29(శ్రీచక్ర): ప్రభుత్వ వ్యవస్థలు బాధ్యతాయుతంగా పనిచేయడానికి ఆర్టిఐ చట్టం ఉపయోగపడుతుందని ప్రజలు తమ హక్కులను తెలుసుకొని వాటిని సద్వినిగా పరుచుకోవాల్సిన అవసరం ఉందని ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఆర్టీఐ చట్టం ఏర్పడి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఆర్ టి ఐ చట్టం పై ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నాగ స్వామి నాయక్ అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమంలో పలువురు వక్తలు అన్నారు . ఆర్టిఐ సమాచారం కొరకు దరఖాస్తు ఎలా చేసుకోవాలి అనే అంశంపై అడ్వకేట్ రవికుమార్ వివరించారు. లీగల్ సర్వీసెస్ యూనిట్ మెంబర్ లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజలు ఈ చట్టాన్ని ఉపయోగించవచ్చు అని పారదర్శకత్వం పెరిగితే ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కమిటీ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా యువత ఈ చట్టంపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని, కావలసిన సమాచారాన్ని అందించడంలో అందించడంలో అధికారులు సహకరించాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ నాగ స్వామి నాయక్ మాట్లాడుతూ డిజిటల్ యుగంలో ఆన్ లైన్ ఆర్టిఐ సేవలు ప్రజలకు మరింత సౌలభ్యాన్ని కలిగిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రోడ్లు భవనాల శాఖ ద్వారా రోడ్ల నిర్మాణానికి రూ.105.66 కోట్లు మంజూరు

### త్వరలో మొదలు కానున్న పనులు :జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి



కర్నూలు, నవంబర్ 29 (శ్రీచక్ర): జిల్లాలో రోడ్లు భవనాల శాఖ ద్వారా పాడై పోయిన రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 105.66 కోట్లు మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి తెలిపారు. జిల్లాలో రోడ్లు భవనాల శాఖ పరిధిలో 222.18 కి.మీ పొడవుతో రోడ్లకు సంబంధించిన 30 పనులకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 105.66 కోట్లు మంజూరు చేసిందని కలెక్టర్ తెలిపారు..ఇందులో భాగంగా ధనాపురం ? హ్వాళగుంద రోడ్ (25.80 కి.మీ) నిర్మాణానికి రూ. 13.70 కోట్లు, బైచిగేరి నుంచి పెద్దకడుబూరు రోడ్ (13.750 కి.మీ)నిర్మాణానికి రూ. 6.40 కోట్లు, ఎమ్మిగనూర్, మాలపల్లి, కోసిగి రోడ్డుకి.మీ 12.00) నిర్మాణానికి రూ. 7.40 కోట్లు నిధులు మంజూరు అయ్యాయన్నారు. త్వరలోనే ఈ పనులను చేపట్టేందుకు టెండర్ లను పిలిచి, ప్రజలకు ఇబ్బంది లేకుండా పనులు సకాలంలో పూర్తిచేయాలనిరహదారులు మరియు భవనాలు శాఖ పర్యవేక్షక ఇంజనీర్ పి.మహేశ్వర రెడ్డిని ఆదేశించామని కలెక్టర్ వివరించారు.

## 25 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి టీజీ భరత్

కర్నూలు, నవంబర్ 29 (శ్రీచక్ర): పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రజలను ఆదుకుంటున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ చెప్పారు. కర్నూలు నగరంలోని ఆయన కార్యాలయంలో కర్నూలు నియోజకవర్గానికి చెందిన 25 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులు ఆయన పంపిణీ చేశారు. నాగమణికి రూ. 56,512, నూర్ ఖాతూన్ కి రూ. 1,42,625, గుర్రెడ్డి గిరిధర్ రెడ్డి రూ. 35,000, ఉమా మహేశ్వరీ రూ. 60,000, అబ్దుల్ అజీమ్ రూ.32,100, నాసిమున్నీస రూ.40,786, ఇక్బాల్ అహమ్మద్ రూ. 1,06,524, సౌజన్య రూ. 53,905, లక్ష్మీదేవి రూ.75,000, మొల్ల ఫాసియా రూ.30,786, అమీనా బీబీ రూ.32,324, జయమ్మ రూ.20,000, అహ్మద్ ఖాన్ 1,53,327, నఫీజ్ అంజ్యూం రూ.1,24,076, ఉమ్మి ఐమాము రూ.35,227, సుచరిత రూ. 50,000, అహ్మద్ అలీ బాషా రూ.99,810, యోగానంద రూ.35,000, స్నేహ రూ. 42,641, శంషాద్ రూ. 144,658, తస్లీమా బేగం రూ.32100, మహమ్మద్ ఇమాదుద్దీన్ రూ.47,619, మైమున్న బేగం రూ. 47,919, శ్రీవాణి రూ. 27060, ఇజ్రాయిల్ రూ.50,000 చెక్కులు అందించారు. మొత్తం 15 లక్షల 74 వేల 999 రూపాయల విలువ చేసే చెక్కులు బాదితులకు ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన తమ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు.



## ఎమ్మిగనూరు మండల కారు ప్రమాద బాధితులను పరామర్శించిన మంత్రి టి.జి.భరత్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి





కర్నూలు , నవంబర్ 29 (శ్రీచక్ర): ఎమ్మిగనూరు మండలం కోటేకల్ గ్రామ సమీపంలో జరిగిన కారు ప్రమాద బాధితులను పరామర్శించిన మంత్రి టి.జి.భరత్ మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి. శనివారం ఉదయం రాష్ట్ర పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి , కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కాజువాలిటీ విభాగాన్ని సందర్శించారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కోటేకల్ గ్రామ సమీపంలో జరిగిన ఘోర కారు ప్రమాద ఘటన లో గాయపడ్డ కర్ణాటక రాష్ట్ర కొల్లార్ జిల్లా బంగారు పేట వాస్తవ్యులు , ఒకే కుటుంబానికి చెందిన గంగమ్మ వయసు 55 సంవత్సరాలు మరియు చేతన్ కుమార్ వయసు 25 సంవత్సరాలు చికిత్స పొందుతున్న వారికి అందుతున్న చికిత్స వివరాల గురించి డాక్టర్ల తో అడిగి తెలుసుకున్నారు. వారికి అత్యంత మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు ను ఆదేశించారు. ఈ పర్యటనలో సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, సి ఎస్ ఆర్ ఎమ్ పద్మజ , ఆర్ ఎం ఓ వెంకటరత్నం , డిసిహెచ్ఎస్ జఫరుల్లా, సంబంధిత డాక్టర్లు పాల్గొన్నారు.

## పదవి వీరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ కు సన్మానం

### సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ యం. మహేష్ కుమార్, :ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్





కర్నూలు, నవంబర్ 29(శ్రీచక్ర): సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు అధికారులు పదవి వీరమణ పొందడం అభినందనీయమని సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ యం. మహేష్ కుమార్, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ లు తెలిపారు.కర్నూలు పిసిఆర్ లో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఎమ్ . నరసింహులు శనివారం పదవి వీరమణ పొందారు. ఈ సంధర్బంగా జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో హెడ్ కానిస్టేబుల్ ఎమ్. నరసింహులు ను శాలువ, పూలమాలతో హోంగార్డు కమాండెంట్ , ఎఆర్ అడిషనల్ ఎస్పీలు సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీ గారిని సంప్రదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నారాయణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, పదవి వీరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ ఎమ్. నరసింహులు కుటుంబ సభ్యులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయిలో పేదలకు వైద్యం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నాం:రాష్ట్ర పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్





కర్నూలు , నవంబర్ 29 (శ్రీచక్ర): కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయిలో పేదలకు వైద్యం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నాం అని, ఆ మేరకు ఆస్పత్రిని ఉన్నత స్థాయికి తీసుకువెళ్తామని మంత్రి టి.జి.భరత్ తెలిపారు.శనివారం ఉదయం సర్వజన ఆసుపత్రిలో రూపాయలు 41 లక్షలు ఖర్చుతో ఆధునీకరించిన 4 గదుల పేయింగ్ బ్లాక్ ను పరిశ్రమలు , వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ప్రారంభించారు. అనంతరం మంత్రి టి.జి.భరత్ మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ... కర్నూలు సర్వజన ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని, ప్రస్తుతం పేయింగ్ బ్లాక్ లో నాలుగు గదుల సముదాయాన్ని ఆధునికరించి ప్రారంభించామని , ఇందులో ఒకటి సూట్ రూము, మిగిలినవి మూడు ఏసీ గదులని , ఇవి కార్పొరేట్ ఆసుపత్రి స్థాయిలో ఉన్నాయని, డబ్బులు చెల్లించి వినియోగించుకునే వారికి సౌకర్యంగా ఉంటాయని తెలిపారు. ఇంకా ఆస్పత్రిలో అవసరం మేరకు వివిధ విభాగాల్లో ఆధునిక పేయింగ్ బ్లాకులను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. కర్నూలు మెడికల్ కాలేజ్ నుండి ఎంతోమంది ప్రఖ్యాత డాక్టర్లుగా దేశ విదేశాల్లో సేవలు చేస్తున్నారని తెలిపారు. వారి సలహాలు మరియు ప్రముఖ డాక్టర్లను ఆసుపత్రి అభివృద్ధి కమిటీలో తీసుకొని వారి



సూచనల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఈ ఆసుపత్రిలో ప్రముఖ వైద్యులు సేవలు అందిస్తూ ఉన్నందున మరియు మంచి సౌకర్యాలు ఉన్నందున ప్రక్క నున్న రాష్ట్రాల నుండి జిల్లాల నుండి వైద్య సేవలు పొందడానికి వస్తూ ఉంటారని వారికి అన్ని సేవలు ఇక్కడ లభిస్తాయని తెలిపారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రెండు మూడు టర్మ్ లు పనిచేయగలిగితే గుజరాత్ ప్రభుత్వం లాగా ఆంధ్రప్రదేశ్ కూడా గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి మాట్లాడుతూ. నూతన పేయింగ్ బ్లాక్ మంత్రి అందించిన రూ. 41 లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులతో అందుబాటులోకి రావడం శుభ పరిణామం అని, ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు ఉండటం వలన వీటిని ఐసీయూ లాగా కూడా వినియోగించుకోవచ్చని, డబ్బులు చెల్లించ గల వారికి అందుబాటులో ఉండే విధంగా చార్జెస్ ఉంటాయని తెలిపారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్లేయింగ్ బ్లాక్ విషయం మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లిన వెంటనే సానుకూలంగా స్పందించి తమ టి.జి.వి సంస్థ నుండి సిఎస్ఆర్ ఫండ్స్ రూపంలో రూ 41 లక్షల నిధులు అందించి ప్రస్తుతం ఈ బ్లాక్ ఏర్పడడానికి మంత్రి భరత్ కారకులయ్యారని , మూడు నెలల లోపల ఈ పనులు పూర్తయ్యాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మ , డిప్యూటీ సూపరిండెంట్ లక్ష్మీబాయి, సి ఎస్ ఆర్ ఎమ్ పద్మజ , ఆర్ ఎం ఓ వెంకటరత్నం ,డి సి హెచ్ ఎస్ జఫ్రుల్లా, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ ప్రవీణ్ , రఘునాథ్ రెడ్డి , జగదీష్ , ప్రదీప్ , ఏపీఎంఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిరంజీవి, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## జీ.సురేష్ కుమార్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులు: మాజీ ఎమ్మెల్యే కాటసాని



పాణ్యం, నవంబర్ 29 (శ్రీచక్ర): మద్దూరు గ్రామ వైఎస్ఆర్సీపీ నాయకులు జీ.సురేష్ కుమార్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి. పాణ్యం నియోజకవర్గం పాణ్యం మండలం మద్దూరు గ్రామ వైఎస్ఆర్సీపీ నాయకులు గోపవరం సురేష్ కుమార్ రెడ్డి అనారోగ్యతో మరణించారు. శనివారం ఈ విషయం తెలుసుకున్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మద్దూరు గ్రామానికి వెళ్ళి సురేష్ కుమార్ రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## డిసెంబర్ 1 వ తేదీ ( సోమవారం) ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం

### అర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు:జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి

కర్నూలు , నవంబర్ 29(శ్రీచక్ర): వచ్చే నెల డిసెంబర్ 1 వ తేదీ సోమవారంఉదయం9-30 గంటలకు కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ×అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చుఅర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు ఓవవనీబజీఎ.జీజూ.ఐనీల.తిని (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

## గ్రామీణ స్థాయిలో ఉన్న సమస్యలపై అవగాహన పెంచుకుని పరిష్కారానికి కృషి చేయాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి






కర్నూలు, నవంబర్ 29 (శ్రీచక్ర): గ్రామీణ స్థాయిలో ఉన్న సమస్యలపై అవగాహన పెంచుకుని పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టర్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో అఖిల భారత సర్వీస్ లకు చెందిన అధికారులు శిక్షణ నిమిత్తం కర్నూలు జిల్లాకు విచ్చేసిన సందర్భంగా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అఖిల భారత సర్వీస్ లకు చెందిన అధికారులు శిక్షణ నిమిత్తం కర్నూలు జిల్లాకు విచ్చేసిన సందర్భంగా వారు గ్రామాల్లో పర్యటించినప్పుడు శానిటేషన్ ఏ విధంగా ఉంది, పిల్లలకి వడ్డిస్తున్న మిడ్ డే మిల్స్ ఏ విధంగా ఉంది, అంగన్వాడి కేంద్రాల నిర్వహణ ఎలా ఉంది, అని ఆరా తీశారు.. అంగన్వాడి కేంద్రాల నిర్వహణ బాగుందని, పిల్లలకి వడ్డిస్తున్న మిడ్ డే మిల్స్ బాగుందని, శానిటేషన్ కొంత మెరుగు పడాలని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని, తీసుకుంటున్న చర్యల గురించి కలెక్టర్ వివరించారు.. క్షేత్ర స్థాయి పర్యటనల వల్ల సమస్యలు తెలుస్తాయని, ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలు ఎక్కువగా ఉన్నందువల్ల, సమస్యలపై దృష్టి సారించి, ప్రజలకు సేవ చేయాలని కలెక్టర్ అఖిల భారత సర్వీసుల అధికారులకు సూచించారు. సమావేశంలో అఖిల భారత సర్వీస్ లకు చెందిన అధికారులు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన బత్తుల




మార్కాపురం,నవంబర్ 28: శ్రీ చక్ర మార్కాపురం కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మార్కాపురం జిల్లా ఆమోదించిన నేపద్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,యువనాయకుడులోకేష్‌బాబు,బిజెపిరాష్ట్రఅధ్యక్షులు మాధవన్, మార్కాపురంనియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కి మార్కాపురం పట్టణ ప్రముఖ సామజిక వేత్త బత్తుల నరసింహారావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బత్తుల నరసింహారావు మాట్లాడుతూ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సారథ్యంలో పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ మార్కాపురం జిల్లా సహకారం అయిందని తెలిపారు. జిల్లా ఏర్పాటుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.. మార్కాపురం జిల్లా ఏర్పాటుతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు..

## మసీదులకు ప్రాపర్టీ సర్టిఫికెట్లు ఇవ్వాలి



మార్కాపురం పట్టణ తెలుగుదేశం పార్టీ.అధ్యక్షుడ పఠాన్ ఇబ్రహీం ఖాన్‌మార్కాపురం నవంబర్ 29 శ్రీ చక్రమార్కాపురం పట్టణ మసీదుల ప్రాపర్టీస్ సర్టిఫికెట్ కోసం మార్కాపురం పట్టణ మసీదుల ముతవల్లిలు మరియు మైనార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు పఠాన్ ఇబ్రహీం ఖాన్ ఆధ్వర్యంలో మార్కాపురం ఎమ్మార్వో గారితో కలిసి వినతి పత్రం అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ గఫార్, మాజీ వైస్ చైర్మన్ షేక్షావలి, పఠాన్ గులాబ్, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు మొగల్ జాబీర్, పట్టణ ముతవల్లి ల యూనియన్ అధ్యక్షుడు మిర్జా సఫ్దర్ అలీ బేగ్, ముతవల్లిలు షేక్ రజాక్, షేక్ కరీముల్లా, మున్నా, షఫీ, నాగూర్ , పఠాన్ వాహిద్ ఖాన్, అబ్దుల్ మజీద్, హసన్ భాష, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సేవా చేయడమే దేవుడిచ్చిన వరం - టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ రాఘువేంద్ర రెడ్డి





మంత్రాలయం , నవంబర్ 29,(శ్రీచక్ర) : నిరుపేదలకు సేవ చేయడమే దేవుడిచ్చిన వరం అని మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఆర్ కె కంటి వైద్యశాల వైద్యాధికారి హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు కంటి చూపు సరిగా లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులలో కంటి వైద్యులు డాక్టర్ హేమంత్ కుమార్ ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కంటి ఉచిత వైద్య శిబిరానికి ఈ కార్యక్రమంలో దాదాపు 200 మందికి పైగా వినియోగించుకోవడం జరిగిందన్నారు. 20 సంవత్సరాలుగా మంచి అనుభవం కలిగిన డాక్టర్ ఎమ్మిగనూరులో ఆర్కే హాస్పిటల్ నందు దాదాపు వెయ్యికి పైగా కంటి ఆపరేషన్లు విజయవంతంగా చేయడం జరిగిందన్నారు. ఆరోగ్యశ్రీ రాక ముందు అనేకమంది నిరుపేదలకు ఉచితంగా కంటి వైద్య సేవలు అందించి ప్రశంసలు పొందినటువంటి గొప్ప వ్యక్తి , డాక్టర్ హేమంత్ కుమార్ అన్నారు. ఇలాంటి క్యాంపులు పెట్టడం వల్ల ప్రజల నిరుపేదలు కంటి చూపు ద్వారా తమ జీవితాలు మెరుగు పడుతున్నాయన్నారు. అనంతరం డాక్టర్ కు శాలువ కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఓ ఆనందరావు, హాస్పటల్ సిబ్బంది రాఘవేంద్ర, కుమార్, ఇక్బాల్, ఇస్మాయిల్, శాంతి ,కవిత, నటరాజ్ స్వామి, శేఖరు, గ్రామ కార్యదర్శి వేణుగోపాల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో బి. శ్రీనివాసుల అసభ్య ప్రవర్తనపై వెంటనే శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి :రెడ్డి సంక్షేమ సంఘం డిమాండ్



కర్నూలు, నవంబర్ 29 (శ్రీచక్ర): నందికొట్కూరు ఆర్డీఓ శ్రీమతి డి. నాగజ్యోతి గారిపై తీవ్ర అసభ్య పదజాలంతో వ్యాఖ్యానించిన నందికొట్కూరు ఎమ్మార్వో బి. శ్రీనివాసుల ప్రవర్తన సామాజిక మాధ్యమాలలో వైరల్ కావడంతో జిల్లా ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోందనీ, ఎమ్మార్వో శ్రీనివాస్ పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. కొణిదెల గ్రామానికి చెందిన చిన్న నరసింహయ్య కుమారుడు వెంకయ్య, 1976లో శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థానానికి దీపారాధన, నెయ్యి, నివేదన ఖర్చుల కోసం 6.18 సెంట్ల (సర్వే నెం. 343/1) భూమిని దానం చేయగా, గత నాలుగేళ్లుగా ఆ దేవాలయ కమిటీ భూమి రక్షణ కోసం నిరంతరం పోరాడుతోంది. దేవస్థాన కమిటీ సభ్యులు చల్లా వెంకట్రెడ్డి, చల్లా ప్రకాశ్ రెడ్డి, పాణ్యం నాగరాజు, వంగల ప్రతాపరెడ్డి, సూది రెడ్డి మహేష్ రెడ్డి, తెలుగు వెంకటేశ్వర్లు, వి. ఆంజనేయులు భూమికి సంబంధించిన అన్ని పత్రాలను సమర్పించినప్పటికీ, నందికొట్కూరు ఎమ్మార్వో బి. శ్రీనివాసులు నిర్లక్ష్య ధోరణితో స్పందించకుండా కాకుండా, వారి పట్ల మరియు పైఅధికారుల పట్ల అసభ్య పదజాలం ఉపయోగించడం తగదని వారు తెలిపారు. ఆర్డీఓ కార్యాలయం భూమి వివాదంపై విచారణకు ఎమ్మార్వోకు స్పష్టమైన సూచనలు ఇచ్చినప్పటికీ, వాటిని పాటించకుండా ×పై అధికారుల పైన అసభ్య పద జాలం తో చెప్పి దూషించడం, అసభ్య వ్యాఖ్యలు చేయడం, ఇది ఒక ప్రభుత్వ అధికారి ప్రవర్తనకు పూర్తిగా విరుద్ధం. ముఖ్యంగా, శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవాలయ భూమిని రాజకీయంగా ప్రభావశీలులైన కొంతమందికి కట్టబెట్టే ప్రయత్నాల్లో ఎమ్మార్వో బి. శ్రీనివాసులు వ్యవహరిస్తున్నారని కమిటీ సభ్యులు ఆరోపించారు. ఈ ఘటనలన్నిటినీ పరిగణనలోకి తీసుకుని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం ? ఉమ్మడి కర్నూలు జిల్లా క్రింది డిమాండ్లను తెలుపుతున్నది. 1. నందికొట్కూరు ఎమ్మార్వో బి. శ్రీనివాసులపై వెంటనే శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకోవాలి. 2. ×ఆర్డీఓ గారిపై చేసిన అసభ్య వ్యాఖ్యలకు ఆయనను సస్పెండ్ చేసి, దర్యాప్తు ఆదేశించాలి. 3. ×శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థానం భూమిపై నిష్పక్షపాత విచారణ చేసి, భూమిని దేవాలయ పరిధిలోనే రిజిస్టర్ చేసి రక్షణ చర్యలు చేపట్టాలి. 4. ×దేవాలయ కమిటీ సభ్యులను బెదిరించడం, అవమానించడం వంటి వ్యవహారాలను తక్షణం నిలిపివేయాలి. రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు ఈ సంఘటనపై తీవ్రంగా ఆక్షేపిస్తూ, ×దేవాలయ భూమి రక్షణ కోసం అవసరమైతే ధార్మిక సంఘాలతో దేవాలయాల కమిటీలతో కలిసి భారీ ఆందోళనలు కూడా చేపడతామని హెచ్చరిస్తున్నారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు సిద్ధం రాజారెడ్డి, రజనీకాంత్ రెడ్డి, రంగారెడ్డి, హరినాథ్ రెడ్డి, శ్రీనివాసుల రెడ్డిలు పాల్గొన్నారు.

## శ్రీ మఠం పీఠాధిపతులకు మైల్స్ లీడర్ షిప్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధానం






మంత్రాలయం , నవంబర్ 29,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్ర స్వామి పీఠాధిపతులు సుబుదేంద్ర తీర్థులకు ఆఫ్రికా దేశానికి చెందిన మైల్స్ లీడర్ షిప్ విశ్వవిద్యాలయం వారు గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేశారు. శనివారం స్థానిక మఠంలో ఆవరణంలోని మధ్వ మార్గ కారిడారు లో వున్న యోగేంద్ర సభా మంధపంలో విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ రవి ఆచార్ చేతులు మీదుగా ప్రశంస పత్రం ,అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా సంభందిత విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ రవి ఆచార్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక, సామాజిక, విద్య, వైద్య సేవల్లో విశిష్ట చేస్తున్న నేపథ్యంలో మైల్స్ లీడర్‌షిప్ విశ్వవిద్యాలయం వారు గౌరవ డాక్టరేట్‌ను అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత, పండిత కేసరి మహా మహోపాద్యాయ బిరుదాంకితులు రాజా యస్ గిరియాచార్యులు, కర్ణాటక రాష్ట్ర రిటైర్డ్ ఛీఫ్ జస్టిస్ కె. శ్రీధర్ రావు, ఫార్మర్ వైస్ ఛాన్సలర్ విఆర్ పంచముఖి, మహా మహోపాద్యాయ డాక్టర్ హరిదాస భట్, హాసన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. సి. తారానాథ్, మైల్స్ లీడర్‌షిప్ యూనివర్సిటీ మెంబర్ డాక్టర్ కెటి రాజేంద్ర కుమార్, శ్రీ మఠం ఏఏఓ మాధవ శెట్టి మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు ధార్మిక అధికారి శ్రీపతి ఆచార్ అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి శ్రీ గురు సార్వభౌమ సంస్కృత విద్యాపీఠం మాజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ వాదిరాజాచార్, శ్రీ సుజయీంద్ర ఆరోగ్య శాల వైద్యులు డాక్టర్ సుధీంద్రరావు ఇతర పండితులు శ్రీ మఠం ఉద్యోగులు, సంస్కృత విద్యాపీఠం గురువులు విద్యార్థులు భక్తులు పాల్గొన్నారు.

## వైష్ణవి స్కూల్ లో విద్యార్థులకు భగవద్గీత శ్లోక ల పై పోటీలు





మంత్రాలయం , నవంబర్ 29,(శ్రీచక్ర) : మండల కేంద్రమైన మంత్రాలయం లోని వైష్ణవి స్కూల్ లో శ్రీ కృష్ణ పరబ్రహ్మ తెలుగు మాస్టర్ ,ఎంఈఓలు ఖాజ మొహినీద్దీన్ ,రాగన్న అధ్వర్యంలో వివిధ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు భగవద్గీత శ్లోక పై శనివారం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 1తేదిన జరిగే గీతా జయంతిని పురస్కరించుకొని వైష్ణవి స్కూల్ లో భగవద్గీశ్లోక పై పోటిలు నిర్వహించడం జరిగిందని , ఈ పోటీలకుసు మారు 150 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని , విద్యార్థులకు డిసెంబర్ 1 తేదిన మంత్రాల యం లోని పాత ఊరిలో ఉన్న ఆంజినేయ స్వామి దేవాలయం దగ్గర బహుమతులను అందజేయడం జరగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జీనియస్ గ్లోబల్ స్కూల్స్ కరస్పాండెంట్ గంగాధర్ రెడ్డి , వైష్ణవి స్కూల్ ఏవో రాఘవేంద్ర టీడీపీ నాయకులు అశోక్ రెడ్డి, శివ,హెచ్ఎం అశ్విని , అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు బృందం పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు మండల పరిధిలోని కోటేకల్ గ్రామం దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం,





ఎమ్మిగనూరు, నవంబర్, 25 (శ్రీ చక్ర): కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరు మండల పరిధిలోని కోటేకల్ గ్రామం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదం గురించి తెలుసుకున్న ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవి.జయనాగేశ్వర్ రెడ్డి ఉటావుటేనా ప్రమాదం జరిగిన తోట వెళ్లి మృతులను చూసి తీవ్రగ్భ్భాంతి వ్యక్తం చేశారు. జరిగిన ఘోర రోడ్డు ప్రమాద స్థలానికి చేరుకుని జరిగిన ఘటనను చూసి ఎమ్మిగనూరు శాసన సభ్యులు బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి అక్కడి పరిస్థితులను స్థానికులతో, అధికారులతో స్వయంగా వివరాలను తెలుసుకున్నారు.రోడ్డు ప్రమాదం పై సంబంధిత అధికారులతో మాట్లాడి వివరాలు సేకరించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణం మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.రెండు కార్లు ఢీకొన్న ఈ భయంకర ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు చిన్నారులతో సహా ఐదుగురు మృతి చెందడం ఎంతో బాధాకరమని ఎమ్మెల్యే డాక్టర్ బీవి.జయనాగేశ్వర్ రెడ్డివిచారంవ్యక్తం చేశారు.మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు.

## పారిశుధ్య కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించాలి

తిరుపతి,నవంబర్ 29(శ్రీచక్ర): జిల్లాలో కాంట్రాక్టు పద్ధతిన పనిచేసే పారిశుధ్య కార్మికులకు జీతాలు సకాలంలో చెల్లించేలా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు పారిశుద్ధ కార్మికుల సంక్షేమంపై సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలోని పారిశుద్ధ కార్మికుల జీతాలను సకాలంలో చెల్లించాలని తెలిపారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, సెలవు రోజులలో జీతాలలో కోత లేకుండా చూడాలని అన్నారు. కోత పెట్టడం వలన వారి జీవన ఆధారము కష్టమవుతుందని తెలిపారు. పారిశుద్ధ కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్ మంజూరయ్యేలా చూడాలని అన్నారు. ఆరోగ్య శాఖ అధికారులు మరియు మున్సిపల్ శాఖ వారు పారిశుధ్య కార్మికుల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.

# నగరాభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

**రూ.1.61 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి టీజీ భరత్ శంకుస్థాపన**

**ఏ, బి, సి క్యాంపుల్లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుతో నగరాభివృద్ధికి నాంది**





కర్నూలు, నవంబర్ 29 (శ్రీచక్ర): కర్నూలు నగరాభివృద్ధికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం, స్థానికంగా తాము చిత్తశుద్ధితో కష్టపడి పనిచేస్తున్నామని, ఇటువంటి సమయంలో కొందరు తమపై చేస్తున్న దుష్ప్రచారం తగదని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ.భరత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం నాడు 18, 8, 45వ వార్డుల్లో రూ.1.61 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి, చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లుతో కలిసి భూమిపూజలు నిర్వహించారు. 8వ వార్డు జొహరపురం కేసీ కెనాల్ ప్రక్కనున్న క్రైస్తవుల స్మశాన వాటికలో రూ.18 లక్షలతో మౌలిక వసతుల పనుల ప్రారంభోత్సవం, 8వ వార్డు పెద్ద పడఖాన కమ్యూనిటీ హాల్ వెనుక దండేగేరి ప్రాంతాల్లో రూ.62 లక్షలతో సీసీ రహదారుల నిర్మాణానికి, 45వ వార్డు వెంకటరమణ కాలనీ?ప్రీమ్‌నగర్ కాలనీల్లో రూ.49 లక్షలతో సీసీ రహదారులు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "పండ్లు కాసే చెట్టుపైనే రాళ్లు పడతాయి" అనే సామెతను ఉదాహరించారు. పనిచేస్తున్న తమపైనే అవాస్తవాలు, దుష్ప్రచారం జరుగుతోందని మండిపడ్డారు. నగరాభివృద్ధి పరంగా హైకోర్టు బెంచ్ నగర నడిబొడ్డున ఏర్పడటం ఎంతో ముఖ్యమని, ఏ?బి?సి క్యాంపుల్లో ప్రజలు సహకరించాలని సూచించారు. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా కర్నూలు అభివృద్ధి గురించే ఆలోచన మొదటుంటుందని, గతంలో కర్నూలు కోసం కేంద్ర మంత్రులను కలిసి వచ్చిన దాఖలాలు లేవన్నారు. చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్రానికి అభివృద్ధి సాధ్యమని, ప్రజల ఆశీస్సులు కూటమి ప్రభుత్వంపై కొనసాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కొన్ని పత్రికలు ప్రచారం చేస్తున్న అవాస్తవ కథనాలను న్యాయస్థానాల్లో పోరాడతామని స్పష్టం చేశారు. ఓర్వకల్లులో వేల కోట్ల పెట్టుబడులు, వేలాది యువతకు ఉపాధి అవకాశాలు ఏర్పడుతున్న సమయంలో కొందరు దీన్ని కూడా ఓర్వలేక విమర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. జిల్లా అభివృద్ధికి చంద్రబాబు పూర్తిగా కట్టుబడి ఉన్నారని మంత్రి తెలిపారు. నగరంలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని, గత పాలకులు పూర్తి మౌలిక సదుపాయాల కల్పనను విస్మరించారని పేర్కొన్నారు. క్రైస్తవ స్మశాన వాటికను గతంలో తమ ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి చేశామని, ఇప్పుడు మళ్ళీ తామే అభివృద్ధి చేస్తున్నామన్నారు.

శ్రీచక్ర

ఆదివారం నవంబర్30 2025

## గూడూరు ను నెల్లూరు జిల్లాలో కలపాలి...,బీజేపీ సీనియర్ నాయకులు పేర్నాటి.రంగారెడ్డి వెల్లడి...,



కోట నవంబర్ 29 (శ్రీ చక్ర): గూడూరు అసెంబ్లీని నెల్లూరు జిల్లాలో కలపాలని ప్రజల మనోగతమని, గూడూరు మాకు కావాలని తిరుపతి ప్రజలు కోరలేదని గూడూరు నియోజకవర్గ బిజెపి సీనియర్ నాయకులు పేర్నాటి. రంగారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నెల్లూరు జిల్లా సంస్కృతి,సాంప్రదాయం, భాషలో యాస గూడూరులో ప్రతిబింబిస్తుందని,గూడూరు వాసులకు నెల్లూరు అన్ని విధాలుగా అనుకూలం అని తెలిపారు.రాష్ట్ర సీఎం నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో గూడూరును నెల్లూరులో కలుపుతానని హామీ ఇచ్చారని అయితే నేడు ఆ హామీని విస్మరించి మాట తప్పారన్నారు. నెల్లూరు జిల్లా తీర ప్రాంతంతో మమేకమైన గూడూరు వాసులను నెల్లూరు సంస్కృతి,బంధాలు, బాంధవ్యాల నుండి వేరు చేయడాన్ని గూడూరు ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని తెలియజేశారు .అదేవిధంగా గూడూరు ను తిరుపతి జిల్లాలో కలపాలనుకోవడాన్ని గూడూరు ప్రజలు తరపున వ్యతిరేకిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ జిల్లాల నిర్మాణం చట్టం 1974 ప్రకారం ఆర్టిఐ 1498 లో ప్రిలిమనరీ నోటిఫికేషన్ ఉత్తర్వులపై చట్ట ప్రకారం మా అభ్యంతరములను తెలుపుతున్నామని గుర్తు చేశారు. ప్రస్తుతం గూడూరు ను నెల్లూరులో కలుపుతానన్న ముఖ్యమంత్రి హామీని అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చిట్టమూరు నాయకులు డి.గోపాల్ రెడ్డి,ఎమ్.రమేష్ లు ఉన్నారు.

## రక్తదానం చేసి పలువురు ప్రాణాలు కాపాడండి...,చెందోడులో రక్తదాన శిబిరం...,






కోట నవంబర్ 29 (శ్రీ చక్ర): కోట మండలం చెందోడు గ్రామంలో స్వర్గీయ విద్యా ప్రదాత ముప్పవరపు. వెంకటేశ్వరరావు,ముప్పవరపు. ఆదిలక్ష్మి ల జ్ఞాపకార్థం ఎం.వి.రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిబిరాన్ని ఏ.ఓ.శివకుమార్,చెందోడు పంచాయతీ సెక్రెటరీ సమాధి.కిరణ్ కుమార్ ప్రారంభించారు.ముందుగా వెంకటేశ్వరరావు ఆదిలక్ష్మి ల చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజల్వన చేసి నివాళులర్పించారు.ఏ ఓ శివకుమార్,పంచాయతీ సెక్రటరీ ఎస్.కిరణ్ కుమార్ రక్తదానం చేయడం విశేషం. గూడూరు పట్టణానికి చెందిన మేడి పల్స్ బ్లడ్ సెంటర్ రక్తదాత నుంచి రక్తాన్ని సేకరించారు. ఎం.వి.రావు.ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరంలో అయ్యప్ప భక్తులు కళాశాల విద్యార్థిని, విద్యార్థులు తల సేమియా చిన్నారుల కోసం గర్భిణీ స్త్రీల కోసం తరలివచ్చి రక్తదానం చేశారు.తమ ఫౌండేషన్ పిలుపునిచ్చిన వెంటనే రక్తదాతలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయడం అభినందనీయమని ఎం.వి. రావు ఫౌండేషన్.చైర్మన్ ముప్పవరపు.లీలా మోహన్ కృష్ణ అభినందనలు తెలిపారు. రక్తదానం చేసిన రక్తదాతలకు సర్టిఫికెట్లను,పండ్లు పంపిణీ చేశారు.నేడు ఉన్న పరిస్థితులు వర్షంలో సైతం రక్తదానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలు కాపాడగలిగారని రక్తదాతలను మేడి పల్స్ నిర్వాహకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.రావు. ఫౌండేషన్ చైర్మన్ లీలా.మోహన్ కృష్ణతోపాటుకార్యదర్శిముప్పవరపువిజయలక్ష్మి, రక్తదాతలు మేడిపల్స్ బ్లడ్ సెంటర్ నిర్వాహకులు వంశి రెడ్డి, టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

## ఘనంగా దళిత ఉద్యమకారుడు ఆర్.వి.రమణయ్య ప్రథమ వర్ధంతి

కోట నవంబర్ 29 (శ్రీ చక్ర): కోట మండలంలో ప్రముఖ దళిత ఉద్యమకారుడు,సమాజ సేవకుడు ఆర్.వి.రమణయ్య ప్రథమ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు,ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు,దళిత సంఘ నాయకులు,యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.వర్ధంతి సందర్భంగా ఆర్వి.రమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆయన చేసిన సేవలు,సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటాలను గూర్చి సభలో పలువురు స్ఫూర్తిదాయకంగా స్మరించుకున్నారు.దళితుల హక్కుల కోసం ఆయన జీవితాంతం చేసిన పోరాటం యువతకు ఆదర్శమని వక్తలు పేర్కొన్నారు.సమాజ మార్పు కోసం ఆర్వి.రమణయ్య ఆలోచనలు, సేవా భావం ఎప్పటికీ మరిచిపోలేనివని,వారి ఆశయాలను కొనసాగించాలని హాజరైన నాయకులు పిలుపునిచ్చారు.అనంతరం అన్నదాన కార్యక్రమం,సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలు ఎంఈఓ దారా.మస్తానయ్య,దళిత నాయకులు మిజూరు మల్లిఖార్జున్ రావు,బీ.ఆర్ అంబేద్కర్,రిటైర్డ్ జిల్లా సర్వేయర్ బందిల. సురేంద్రబాబు, ఎస్.సుధాకర్, పేర్నాటి.వెంకటేశ్వర్లు, ఎంబేటీ జయరాజు పాల్గొన్నారు.





## అప్పు తీసుకున్న డబ్బులు తిరిగి ఇప్పించాలంటూ రుణదాత భాగ్యమ్మ పోలీస్ స్టేషన్ల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగిన తిరిగిన ఫలితం లేదంటూ బాధిత మహిళ తీవ్ర ఆందోళన,



పెద్దకడబూరు,నవంబర్, 29 (శ్రీ చక్ర):- కర్నూలు జిల్లా వేముగోడు గ్రామానికి చెందిన కమ్మరి భాగ్యమ్మ న్యాయం చేయండంటూ కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా ఫలితం లేదంటూ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా బాధ్యత మహిళా మాట్లాడుతూ 5 సార్లకు పైగా కర్నూలు జిల్లా ఎస్పీని సంప్రదించినా కూడా ఫలితం లేదంటూ బాధిత మహిళ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నన్ను డబ్బు విషయంలో మోసం చేసిన లలితమ్మ, అనురాధలపై చర్యలు తీసుకోవాలని కర్నూలు జిల్లా వేముగోడు గ్రామానికి చెందిన కమ్మరి భాగ్యమ్మ అనే వ్యక్తి తనను నమ్మించి మోసం చేసిన పెద్దకడబూరు గ్రామానికి చెందిన వడ్ల లలితమ్మ, అనురాధపై చర్యలు తీసుకొని తనకు పూర్తిగా న్యాయం చేయాలని బాధిత మహిళ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కర్నూల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినా ఫలితం లేకుండా పోయిందని డిపిఆర్ ఓ కార్యాలయం సమీపంలో విలేకరుల ముందు తమ గోడును వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ కూతురు చదువుల కోసం దాచుకున్న డబ్బులను నమ్మించి దాదాపు 7, 00, 00080, 000 రూపాయలను తీసుకుని నాకు డబ్బులు ఇవ్వకుండా ఎగరవేయడానికి ప్రయత్నిస్తున్నారని తీవ్రంగా ఆరోపిస్తున్నారు సాయి శక్తుల ఎగరవేయడానికి పాల్పడుతున్నారని తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2024 జులై 1వ తేది ప్రామిసరి నోటు ద్వారా పెద్దకడబూరు గ్రామానికి చెందిన వడ్ల లలితమ్మ 5 లక్షల రూపాయలను తీసుకోవడం జరిగిందని, అలాగే లలితమ్మ చెల్లెలు వడ్ల అనురాధ 1లక్షల రూపాయలను ఫోన్ పే ద్వారా తీసుకోవడం జరిగిందని అలాగే మహేష్ ఆచారి 1 లక్ష 80 లక్ష రూపాయలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. తన వద్ద తీసుకొన్న డబ్బులకు ఆధారాలు కూడా ఉన్నాయని తెలిపారు.తమకు పోలీసులే న్యాయం చేయాలని బాధిత మహిళ భాగ్యమ్మ కోరుతున్నారు.తమ కూతురు సాయి చదువుల కోసం అలాగే పెళ్లి కోసం దాచుకొన్నా డబ్బులని నా డబ్బులు నాకూ తిరిగి ఇవ్వాలని ఋణ గ్రహిత వడ్ల లలితమ్మను పదే పదే అడగటంతో బెదిరింపులకు గురిచేస్తూ ఎగవేతకు పాల్పడుతున్నారని తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అయితే గోనెగడ్ల మండలంలో కానిస్టేబుల్ గా విదులు నిర్వహిస్తున్న వడ్ల మహేష్ ఆచారి అవసరం నిమిత్తం తన వద్ద తీసుకొన్న డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగితే ఎవరికీ చెప్పుకుంటావో,చెప్పుకోపో అంటూ నన్నే బెదిరింపులకు గురి చేస్తున్నాడని బాధిత మహిళ భాగ్యమ్మ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాధ్యత మహిళా భాగ్యమ్మ విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికైనా జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్, స్పందించి తమకు జరిగిన అన్యాయానికి న్యాయం చేసి నేను ఇచ్చిన డబ్బులను నాకు తిరిగి ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని బాధిత మహిళ వేముగోడు గ్రామానికి చెందిన కమ్మరి భాగ్యమ్మ జిల్లా ఉన్నతాధికారులను కోరడమైనది.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి:జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్

**మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు,డ్రగ్స్ వినియోగం పై సమాచారం అందించుటకు టోల్ ఫ్రీ నెంబర్ 1972వాహనాదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి: ఎస్ పి ఎల్ సుబ్బరాయుడు**

తిరుపతి,నవంబర్ 29(శ్రీచక్ర): జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి రోడ్ సేఫ్టీ కమిటీ సమీక్షా సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి ఎల్.సుబ్బరాయుడు, మున్సిపల్ కమిషనర్ మరియు జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ ఎన్. మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ, అడిషనల్ ఎస్పీ రవిమనోహరాచారి, తిరుపతి, చెన్నై, నెల్లూరు నేషనల్ హైవే పిడి లు వెంకటేశ్వర్లు,రవీంద్ర రావు, కొండయ్య చౌదరిలు, జిల్లా రవాణాశాఖ కమిషనర్ మురళీమోహన్,ఆర్ అండ్ బి ఎస్ఇ రాజా నాయక్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదాలలో మరణాల సంఖ్య తగ్గించలన్నారు. అలాగే మద్యం సేవించి వాహనాలను నడిపే వారి మీద కేసు నమోదు చేసి జైలు శిక్ష పడేట్టుచెయ్యాలన్నారు.ప్రమాదములు తరచుగా జరిగే ప్రదేశాలను ఒక కమిటీ ద్వారా గుర్తించి తగు చర్యలు తీసుకోవలని సూచించారు. గత సమావేశంలో సూచించిన విషయాలపై కార్యాచరణ గురించి చర్చించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనాన్ని నడిపే వారి పై పోలీస్ మరియు రవాణా శాఖ సమన్వయముతో స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని సూచించారు. అలాగే హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేస్తే మోటార్ సైకిల్ వారికి చట్టాల గురించి విద్యార్థులకు తెలియ చేయాలి. స్కూల్ పిల్లల తల్లిదండ్రుల చేత సమావేశం నిర్వహించి రోడ్డు భద్రత పై తగు జాగ్రత్తలు తీసుకునేలా స్కూల్ యజమాన్యంకు తెలియజేయాలన్నారు. గంజాయి మరియు మత్తుపదార్థాల వాడకం వలన ఎదుర్కోవలసిన చట్టపరమైన శిక్షలు, మానసిక శారీరక ఇబ్బందుల పై కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, విశ్వ విద్యాలయాల విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.సంబంధిత శాఖలు అందరు సమిష్టిగా కృషి చేసి రహదారి ప్రమాదలు తగ్గించాలన్నారు. హెల్మెట్ పై వాహనదారులకు అవగాహన కోసం ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించాలని,జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో ప్రధాన కూడలిలో అవగాహన ఫ్లెక్సీలను ప్రదర్శించాలన్నారు.జిల్లా ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో ప్రధానంగా 42 బ్లాక్ స్పాట్లు గుర్తించడం జరిగిందని, బ్లాక్ స్పాట్ ల వద్ద ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇంజినీరింగ్, ఎడ్యుకేషన్, ఎన్ఫోర్స్మెంట్, నేషనల్ హైవే, ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ల సమన్వయంతో ప్రమాదాల అరికట్టుటకు అవకాశం ఉందన్నారు. హైవే మొబైల్ వాహనాల ద్వారా ఎప్పటికప్పుడు తరచూ ప్రమాదాలు సంభవించే ప్రదేశాలను గుర్తించాలన్నారు.జాతీయ రహదారుల కూడలిలో మరియు ధాబాలు మరియు రెస్టారెంట్లలో అన్ని చోట్ల సీసీ కెమెరాలు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. తిరుపతి- మదనపల్లి, రేణిగుంట ? నాయుడు పేట హైవేలలో డంబుల్ స్టిక్స్, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ రహదారిపై స్పీడ్ లిమిట్ ఇండికేటర్లు ఏర్పాటు చేయాలని నేషనల్ హై వే అధికారులకు సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని, అలా చేసిన వారి వాహనాలను సీజ్ చేసి జరిమానా విధించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించే విధంగా వాహనాదారులకు అవగాహన కార్యక్రమాలు కల్పించాలన్నారు. కూడళ్ళ వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సిగ్నల్ లను ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదానికి గురిన వారికి అత్యవసర చికిత్స నిమిత్తం ట్రామా కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పిల్లలు మత్తుపదార్థాలకు బానిస కాకుండా చూసుకోవలసిన భాధ్యత తల్లిదండ్రుల పై ఉంటుందన్నారు.సమావేశానంతరం గంజాయి నివారణ, ఆసాంఘీక కార్యక్రలాపాలు, మహిళల పై వేదింపుల పై ఈగల్ పోస్టర్ లను కలెక్టర్, ఎస్పి, ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్, ట్రైనీ కలెక్టర్ లు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి, సూళ్లూరుపేట ఆర్ డి ఓ లు రామ్ మోహన్, కిరణ్మయి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, డిఎస్పి లు,నేషనల్ హైవే అధికారులు, డిఎం అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్,ఎన్ హెచ్ ఏ అధికారి భరత్,డి ఎం హెచ్ ఓ, మున్సిపల్ కమిషనర్లు, ఆర్టిసి ఆర్ఎం జగదీష్, పంచాయతీ రాజ్ అధికారులు,జిల్లా స్థాయి క్లయిమ్ సెటిల్మెంట్ కమిటీ మరియు రోడ్ సేఫ్టీ కమిటీ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధేముద్దు -ఆ అధికారి మాకు వద్దు.మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్లు నిరసన గళం.డిఇ శ్రీకాంత్ వైఖరిని తప్పుపట్టిన కౌన్సిలర్లు.డిఈ ని రీకాల్ చేయాలని ఏకగ్రీవంగా కోరిన కౌన్సిలర్లు.

రామచంద్రపురం, నవంబర్ 29( శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణంలో మున్సిపల్ డిఈ శ్రీకాంత్ వైఖరిని నిరసిస్తూ కౌన్సిలర్లలంతా మూకుమ్మడిగా పట్టణ అభివృద్ధే మాకు ముద్దు-ఆ అధికారి మాత్రం మాకొద్దు అంటూ నిరసన గళం విప్పారు. ఈ మేరకు శనివారం రామచంద్రపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్ పర్సన్ గారంశెట్టి శ్రీదేవి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఆ జెండాలో ఉన్న అంశాలతో పాటు పట్టణానికి చెందిన పలు అంశాలు చర్చించారు. ప్రధానంగా పట్టణంలో కుక్కలు బెడద ఎక్కువగా ఉందని సభ దృష్టికి తీసుకెళ్లి చర్చించారు. దీనిపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కుక్కలు బెడద లేకుండా నిర్మూలన బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మూడవ వార్డు జనసేన కౌన్సిలర్ అంకం శ్రీనివాసు మున్సిపల్ డిఇ శ్రీకాంత్ పై తీవ్ర ఆరోపణలు చేశారు.గతంలో పట్టణాభివృద్ధి దిశగా కౌన్సిల్ మీటింగ్లో పలు అభివృద్ధి పనులకు ఆమోదం జరిగిందని, వాటిని టెండర్ లేదా నామినేషన్ పద్ధతిలో పూర్తి చేయించాలని కోరారు. అయితే మున్సిపల్ డిఈ శ్రీకాంత్ ప్రవర్తన బాగోలేదని గతంలో చేసిన అభివృద్ధి పనులకు సైతం బిల్లులు పెట్టకపోవడంతో కాంట్రాక్టర్లు ఇబ్బందులకు గురవుతున్నట్లు సభ దృష్టికి తీసుకువచ్చారు. అంతేకాకుండా వారంతా మానసికంగా,ఆర్థికంగా నష్టపోతున్నామని ఆవేద చెందుతున్నట్లు పేర్కొన్నారు. ఆయన ఉంటే తాము కాంట్రాక్టర్ పనులు చేయలేమని కరాకండిగా చెబుతున్నారని పేర్కన్నారు. దీంతో కౌన్సిలర్ అంతా మూకుమ్మడిగా డి ఈ ని మారుస్తారా? లేక అభివృద్ధిని ఆపుతారంటూ సమావేశంలో డి ఈ వైఖరి నిరసిస్తూ ముక్తకంఠంతో సభలో లేచి నినాదాలు చేసారు. ఇప్పటికే పట్టణాభివృద్ధి కుంటుపడిందని ఉన్న కొద్ది రోజులు మాకు విలువైనవేనని వెంటనే డిఈని రీకాల్ చేయాలని పట్టుకుంటారు. 23వ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ సీఫ్ విప్ ఫ్లోర్ లీడర్ వాడ్రేవు సాయి ప్రసాద్ మాట్లాడుతూ డి ఈ శ్రీకాంత్ పట్టణాభివృద్ధి ఆటంకం విషయంలో సందేహాలు ఆరోపణలు కాంట్రాక్టర్లు చేయడం, ఏళ్ల తరబడి బిల్లులు పెండింగ్లో ఉండడం, పలు అంశాలు కాంట్రాక్టర్లు కౌన్సిలర్ దృష్టికి తీసుకురావడంతో చేసిన తప్పులు సరిదిద్దుకుంటారా లేని పక్షంలో ఆయన్ని రీకాల్ చేయాలని ఏకగ్రీవంగా తామంతా ఒక వినతిపత్రం సైతం తయారు చేసి ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అయితే డి ఈ సమాధానంతో సంతృప్తి చెందని కౌన్సిలర్స్ ఆయన చేసిన అవినీతిని ఎండ గడతా మంటూ చైర్పర్సన్, మున్సిపల్ కమిషనర్, సాక్షిగా సమావేశంలో చెప్పడం రామచంద్రపురం పురపాలక సంఘ ప్రతిష్టకు అవమానంగా భావిస్తున్నామని కౌన్సిలర్లు సైతం పేర్కొన్నారు.పట్టణ అభివృద్ధికి ఆటంకం లేకుండా చర్యలు: కమిషనర్ రాజు. మున్సిపల్ సమావేశంలో డిఈ శ్రీకాంత్ పై కౌన్సిలర్లు చేసిన ఆరోపణలు , డిమాండ్లను, ప్రత్యక్షంగా విన్న మున్సిపల్ కమిషనర్ రాజు మాట్లాడుతూ పట్టణాభివృద్ధిలో ఏమాత్రం రాజీ పడమని అధికారులు నిర్లక్ష్యం ఉంటే విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే ఆరోపణ చేస్తున్న కాంట్రాక్టర్లను పిలిపించి సమావేశం ఏర్పాటు చేసి లోటుపాట్లు ఉంటే సరిదిద్ది పట్టణాభివృద్ధికి ఏ విధమైన ఆటంకాలు లేకుండా చేస్తామని పేర్కొన్నారు.



## చిట్టేడు లో సివిల్ రైట్స్ డే కార్యక్రమం






కోట నవంబర్ 29 (శ్రీ చక్ర): కోట మండలంలోని చిట్టేడు లోని ఎస్సీ కాలనీ లో శుక్రవారం సివిల్ రైట్స్ కార్యక్రమం తహసీల్దార్ కే జయ జయ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ కాలనీవాసులుతో మాట్లాడుతూ చట్టం ముందు అందరూ సమానులేమని వివక్షలు, అంటరానితనం నిర్మూలన,భావ ప్రకటన స్వేచ్ఛ,పౌర రక్షణ,వ్యక్తిగత స్వేచ్ఛ,పాలన హక్కులు,14 సంవత్సరముల లోపు పిల్లలను వెట్టి చాకిరి పనుల్లో నియమించరాదన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ దిలీప్ కుమార్ నాయక్,మండల వ్యవసాయ అధికారి సుచేంద్ర ప్రసాద్,ఆర్ ఐ ప్రసాద్,సీ డి పి ఓ ముని కుమారి,రెవిన్యూ సిబ్బంది శ్రీధర్,కాలనీవాసులు పాల్గొన్నారు.




# రాంచీ వన్డేలో స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్‌గా రిషబ్ పంత్.. హింట్స్ ఇచ్చిన కెప్టెన్ కేఎల్ రాహుల్

భారత్-దక్షిణాఫ్రికా మధ్య రేపటి నుంచి వన్డే సిరీస్ ప్రారంభం కానున్నది. రాంచీ వేదికగా ఆదివారం తొలి మ్యాచ్ జరుగనున్నది. మధ్యాహ్నం 1.30 గంటలకు జేఎస్‌సీఏ ఇంటర్నేషనల్ స్టేడియం కాంప్లెక్స్‌లో మ్యాచ్ మొదలుకానున్నది. ఈ మ్యాచ్‌లో స్టార్ వికెట్ కీపర్ కం బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్‌కు తుది జట్టులో స్థానంపై కెప్టెన్ కేఎల్ రాహుల్ స్పష్టతనిచ్చాడు. పంత్ జట్టులో వికెట్ కీపర్‌గా మాత్రమే కాకుండా స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్‌గా ఆడే సామర్థ్యం ఉదని వ్యాఖ్యానించాడు. ఆగస్టు 2024లో శ్రీలంక పర్యటన తర్వాత పంత్ వన్డేలు ఆడలేదు.దాంతో పంత్‌కు తుది జట్టులో చోటుపై అనిశ్చితి కొనసాగుతుంది. పంత్ జట్టుకు విలువైన ఆటగాడని రాహుల్ ప్రెస్‌కాన్ఫరెన్స్‌లో తెలిపాడు. 'రిషబ్ గాయం కారణంగా జట్టుకు దూరంగా ఉండాలని వచ్చింది. కానీ,



అతను చాలాకాలం జట్టుతో ఉన్నాడు. అతను ఏం చేయగలడో అందరికీ తెలుసు. కొన్నిసార్లు ఆటగాళ్లు జట్టులోకి వచ్చే అవకాశం వేచి ఉండాల్సి ఉంటుంది' అని పేర్కొన్నాడు. పంత్ ప్లేయింగ్ ఎలెవన్‌లో ఉంటే, వికెట్ కీపింగ్ చేస్తాడని.. ఆ సమయంలో తాను కేవలం ఫీల్డింగ్ మాత్రమే చేస్తానని రాహుల్ చెప్పుకొచ్చాడు. రిషబ్ కేవలం కీపర్ మాత్రమే కాదని.. అతనో గొప్ప బ్యాట్స్‌మెన్ అంటూ చెప్పాడు. దాదాపు రెండేళ్ల తర్వాత మళ్లీ వన్డే జట్టులోకి వచ్చిన రుతురాజ్ గైక్వాడ్‌పై సైతం రాహుల్ ప్రశంసలు కురిపించాడు. బ్యాటింగ్ ఆర్డర్‌లో రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్‌తో పాటు రుతురాజ్ ఓపెనింగ్ పోటీపడుతున్నాడు. ఇటీవల దక్షిణాఫ్రికా-ఏతో జరిగిన మ్యాచ్‌లో రాణించాడు. గైక్వాడ్ ఓ క్లాస్ ప్లేయర్ అని.. తనకు అవకాశం లభించిన ప్రతిసారీ తనను తాను నిరూపించుకున్నాడని తెలిపాడు. దురదృష్టవశాత్తు భారత టాప్-ఆర్డర్ చాలా బలంగా ఉందని.. స్థిపడడంతో చాలామంది ఆటగాళ్లకు చోటు దక్కలేదని రాహుల్ తెలిపాడు. తాజాగా ప్లేయర్లు గాయాల బారిపడడంతో అతనికి మళ్లీ ఆడే అవకాశం దక్కిందని.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటాడని ఆశిస్తున్నట్లు చెప్పాడు. అతని నైపుణ్యంపై ఎలాంటి సందేహం లేదని.. అతనికి సరైన అవకాశం అవసరమని చెప్పుకొచ్చాడు. ఇదిలా ఉండగా.. ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన రెండు టెస్టుల్లో ఘోర పరాజయం పాలైంది. టెస్ట్ సిరీస్‌ను 0-2 తేడాతో ఓడిపోయింది. తాజాగా వన్డేల్లోనైనా రాణించి పరువు కాపాడుకోవాలని యోచిస్తుంది.భారత జట్టు : కేఎల్ రాహుల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, తిలక్ వర్మ, రిషబ్ పంత్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, రుతురాజ్ గైక్వాడ్, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్, ధ్రువ్ జురెల్.దక్షిణాఫ్రికా జట్టు : టెంబా బావుమా (కెప్టెన్), ఐడెన్ మార్క్రామ్, డెవాల్డ్ బ్రూయిస్, నాంద్రే బర్గర్, క్వింటన్ డి కాక్, మార్కో జాన్సెన్, టోనీ డీ జార్జి, రూబిన్ హెర్మన్, ఒట్నీల్ బార్ట్‌మన్, కార్బిన్ బాష్, మాథ్యూ బ్రీట్జ్కే, కేశవ్ మహరాజ్, లుంగీ ఆర్ ఎన్గిడి, రియాన్ రికెల్టన్, ప్రేనెలన్ సుబ్రాయెన్.

# కొత్త పాత్రలో సచిన్ కొడుకు!

భారత క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ కొత్త అవతారమెత్తాడు. పేస్ ఆల్‌రౌండర్ అయిన అర్జున్ టెండూల్కర్ ఓపెనర్‌గా మారాడు. తన తండ్రి తరహాలో ఓపెనింగ్ బ్యాట్స్‌మన్‌గా రాణించాలని భావిస్తున్నాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో గోవాకు ఆడుతున్న అర్జున్ టెండూల్కర్.. ఛండీఘడ్‌తో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో అర్జున్ టెండూల్కర్ ఓపెనర్‌గా బరిలోకి దిగాడు.అంతకుముందు యూపీతో జరిగిన మ్యాచ్‌లోనూ ఇన్నింగ్స్ ప్రారంభించాడు. అయితే ఈ రెండు ఇన్నింగ్స్‌ల్లో అర్జున్ టెండూల్కర్ అంచనాలను అందుకోలేకపోయాడు. యూపీతో మ్యాచ్‌లో 28 పరుగులు చేసిన అర్జున్.. 172 స్ట్రైక్‌రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. నాలుగు బౌండరీలు బాదాడు. చండీఘడ్‌తో మ్యాచ్‌లో మాత్రం 9 బంతుల్లో 3 బౌండరీలు బాది 14 పరుగులు చేసాడు. దురదృష్టవశాత్తు రనౌట్‌గా వెనుదిరిగాడు. యూపీతో మ్యాచ్‌లో బౌలింగ్‌లో విఫలమైనా.. చండీఘడ్‌తో మాత్రం 3 వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో గోవా 52 పరుగుల తేడాతో విజయం సాధించింది. రంజీ ట్రోఫీ అరంగేట్ర



మ్యాచ్‌లోనే సెంచరీ బాదిన అర్జున్ టెండూల్కర్.. తాజా సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నాడు. అతను ఇలానే రాణిస్తే ఐపీఎల్ 2026 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తరఫున తుది జట్టులో ఆడే అవకాశం దక్కనుంది.ఐపీఎల్ 2026 మినీ వేలానికి ముందే లక్నో సూపర్ జెయింట్స్ రూ.30 లక్షలకు ముంబై ఇండియన్స్ నుంచి అర్జున్ టెండూల్కర్‌ను ట్రేడ్ చేసుకుంది. ఐపీఎల్ 2021లో ఈ క్యాష్ రిచ్ లీగ్‌కు ఎంట్రీ ఇచ్చిన అర్జున్.. ఐపీఎల్ 2023 సీజన్‌లో 4 మ్యాచ్‌లు ఆడాడు. ఐపీఎల్ 2024లో ఒక మ్యాచ్ ఆడిన అర్జున్.. మూడు వికెట్లు పడగొట్టాడు. ఓపెనర్ అయిన సచిన్ టెండూల్కర్ ఐపీఎల్ 2010లో 618 పరుగులతో ఆరెంజ్ క్యాప్ అందుకున్నాడు.

# గంభీర్.. ఏం నా చుట్టం కాదు: అశ్విన్

సౌతాఫ్రికా చేతిలో టీమిండియా ఘోర పరాజయానికి హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఒక్కడినే బాధ్యుడిని చేయడం సరికాదని మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అన్నాడు. ఆటలో గెలుపోటములు సహజమని, ఈ ఘోర పరాజయానికి ఆటగాళ్లు కూడా బాధ్యులేనని అభిప్రాయపడ్డాడు. సౌతాఫ్రికాతో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో టీమిండియా 0-2తో క్లీన్ స్వీప్ అయిన సంగతి తెలిసిందే.మరోవైపు సౌతాఫ్రికా 25 ఏళ్ల తర్వాత భారత గడ్డపై టెస్ట్ సిరీస్ గెలిచింది. వరుసగా రెండో ఏడాది కూడా టీమిండియా టెస్ట్ సిరీస్‌లో క్లీన్ స్వీప్ కావడంతో గంభీర్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గంభీర్‌ను హెడ్ కోచ్ పదవి బాధ్యతల నుంచి తప్పించాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు.తాజాగా ఈ వ్యవహారంపై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా స్పందించిన అశ్విన్.. గంభీర్‌కు అండగా నిలిచాడు. 'క్రికెట్ అనేది ఒక ఆట. గెలుపోటములు సహజం. జట్టును నడిపించడం అంత సులువు కాదు. ఈ ఘోర పరాజయానికి గంభీర్ కూడా బాధపడుతున్నాడు. మనం ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలి. ఈ ఓటమికి గంభీర్ ఒక్కరినే బాధ్యుడిని చేయడం సరికాదు. జట్టులో ప్రతీ ఒక్కరు ఈ ఓటమికి బాధ్యులే. భారత క్రికెట్ ఆర్థికంగా చాలా బలమైనది. అందుకే జట్టు ఓటమిపై తీవ్ర చర్చ జరుగుతుంది.హెడ్ కోచ్ బ్యాట్ పట్టుకొని మైదానంలోకి దిగి ఆడలేడు కదా? ఆటగాళ్లు కూడా బాధ్యతాయుతంగా ఉండాలి. ఓటమికి ఒక్కరినే నిందించడం సరికాదు. కోచ్, కెప్టెన్ టీమ్ కాంబినేషన్‌పై నిర్ణయాలు తీసుకుంటారు. కానీ మన జట్టులోని ఆటగాళ్లలో ఒక్కరు కూడా బాధ్యతాయుతంగా ఆడినట్లు కనిపించడం లేదు. పిండి కొద్ది రొట్టె అంటారు. అసలు పిండే లేకుంటే రొట్టెలు ఎలా చేస్తారు? గంభీర్‌ను వెనకేసుకురావడానికి అతను ఏం నా చుట్టం కాదు. తప్పుడు జరగడం సహజం. అయితే ఇలాంటి ఘోర పరాజయాలు ఎదురైనప్పుడు జవాబుదారీతనంగా ఉండటం కీలకం. తప్పు ఎక్కడ జరిగిందో తెలుసుకొని సరిదిద్దుకోవాలి.'అని అశ్విన్ వివరించాడు.



# రాంచీలో రేపే తొలి వన్డే.. సచిన్ 'ఆల్‌టైమ్ రికార్డు'పై కన్నేసిన కోహ్లీ..!



భారత్, దక్షిణాఫ్రికా మధ్య వన్డే సిరీస్ రేపటి నుంచే మొదలవ్వనుంది. టెస్టు సిరీస్‌లో వైట్‌వాష్‌తో పరువు పోగొట్టుకున్న టీమిండియా 50 ఓవర్ల ఫార్మాట్లో విజయంతో మురవాలనే కసితో ఉంది. అనుభవజ్ఞులైన విరాట్ కోహ్లీ రోహిత్ శర్మ స్క్వాడ్‌తో కలవడం జట్టు బలాన్ని పెంచింది. ఆస్ట్రేలియా గడ్డపై ఆఖరి వన్డేలో దంచేసిన ఈ ద్వయం.. ఇప్పుడు స్వదేశంలోనూ సత్తా చాటాలనే కసితో ఉంది. రాంచీలో ఆదివారం జరుగబోయే తొలి వన్డే కోసం రన్ మెషీన్ విరాట్ సుదీర్ఘ సమయం నెట్స్‌లో చెమటోడ్చాడు. రాంచీలో శతకం సాధించాడంటే ఈ ఫార్మాట్‌లో అత్యధిక సెంచరీలతో సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న 'ఆల్‌టైమ్ రికార్డు'ను కోహ్లీ అధిగమిస్తాడు.వరల్డ్ క్లాస్ బ్యాటర్ అయిన కోహ్లీ కొత్తగా నిరూపించుకోవాల్సిందేమీ లేదు. కానీ, వచ్చే వన్డే ప్రపంచకప్ ఆడాలంటే ప్రతి మ్యాచ్‌లోనూ నికలడగా రాణించాల్సి ఉంది. ఆసీస్ పర్యటనలో రెండు డకౌట్ల తర్వాత ఆఖరి వన్డేలో అజేయ అర్ధ శతకం బాదిన విరాట్.. ఇప్పుడు స్వదేశంలో చెలరేగిపోవాలనే పట్టుదలతో ఉన్నాడు. రెండేళ్ల క్రితం వన్డే ప్రపంచ కప్‌లో న్యూజిలాండ్‌పై సూపర్ సెంచరీతో సచిన్ టెండూల్కర్ రికార్డు (49 శతకాలను) సమం చేసిన కోహ్లీ.. దక్షిణాఫ్రికాపై అలాంటి భారీ ఇన్నింగ్స్ ఆడాలని భారత కెప్టెన్ రాహుల్, కోచ్ గంభీర్ ఆశిస్తున్నారు.సఫారీలపై రాంచీలో విరాట్ సెంచరీ కొడితే వన్డేల్లో అత్యధికసార్లు మూడంకెల స్కోర్ చేసిన ఆటగాడిగా చరిత్రకెక్కుతాడు. ఒకవేళ రాంచీలో 64 పరుగులే చేసినా అతడు ద్వైపాక్షిక వన్డే సిరీస్ లో10 వేల పరుగుల క్లబ్‌లో చేరుతాడు. ప్రస్తుతం కోహ్లీ ఖాతాలో 9,936 రన్స్ ఉండగా.. మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ 7,669 పరుగులతో రెండో స్థానంలో ఉన్నాడు.సొంతగడ్డపై కోహ్లీ ఈ ఏడాది ఫిబ్రవరిలో చివరి వన్డే ఆడాడు. దాదాపు 9 నెలల విరామం తర్వాత తనదైన బ్యాటింగ్‌తో అభిమానులను రంజింపజేసేందుకు సిద్ధమవుతున్నాడీ రికార్డ్ బ్రేకర్. టెస్టు సిరీస్‌లో ఘోర పరాజయంతో డీలా పడిన జట్టులో కొత్త ఉత్సాహాన్ని నింపి.. అదిరే విజయాన్ని కట్టబెట్టాలని కోహ్లీ భావిస్తున్నాడు. అందుకే.. శనివారం నెట్స్‌లో అతడు అన్ని రకాల షాట్లు ఆడుతూ తన ఫుట్‌వర్క్ చాటుకున్నాడు. బ్యాక్‌ఫుట్‌లోనూ సాధన చేసిన కింగ్ కోహ్లీ.. త్రోడౌన్ బంతుల్ని సమర్ధంగా ఎదుర్కొన్నాడు. కోహ్లీతో పాటు రోహిత్ శర్మ, కుర్రాడు యశస్వీ జైస్వాల్ సైతం నెట్స్‌లో చెమటోడ్చారు. శుభ్‌మన్ గిల్ గైర్హాజరీలో హిట్‌మ్యాన్‌తో కలిసి యశస్వీ ఇన్నింగ్స్ ఆరంభించనున్నాడు.

# ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ షెడ్యూల్ విడుదల..

## ముంబయి ఇండియన్స్-ఆర్సీబీ మధ్య తొలి మ్యాచ్..!




ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ షెడ్యూల్ విడుదలైంది. టోర్నీ జనవరి 9న మొదలుకానున్నది. తొలి మ్యాచ్ ముంబయి ఇండియన్స్-రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య నవీ ముంబయిలోని డాక్టర్ డీవై పాటిల్ స్టేడియంలో జరుగుతుంది. భారత క్రికెట్ నియంత్రణ బోర్డు నవంబర్ 29న శనివారం ఈ విషయాన్ని ప్రకటించింది. గతంలో నవంబర్ 27న ఢిల్లీలో జరిగిన ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ మెగా వేలం సందర్భంగా లీగ్ చైర్మన్ జయేష్ జార్జ్ టోర్నమెంట్ తేదీలు, వేదికలను వెల్లడించిన విషయం తెలిసిందే. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ మొదటి దశ జనవరి 9 నుంచి జనవరి 17 వరకు నవీ ముంబయిలో జరుగుతుంది. రెండో దశ జనవరి 19 నుంచి ఫిబ్రవరి 5 వరకు వడోదర (బరోడా)లో జరుగుతుంది. ఫైనల్ మ్యాచ్ వడోదరలోనే జరుగుతుంది.లీగ్ దశలో మొత్తం 20 మ్యాచులు జరుగుతాయి. ఎలిమినేటర్ ఫిబ్రవరి 3న జరుగుతుంది. ఆ తర్వాత రెండు రోజుల తర్వాత ఫిబ్రవరి 5న ఫైనల్ జరుగుతుంది. షెడ్యూల్‌లో కేవలం రెండు మాత్రమే డబుల్ హెడర్స్ మ్యాచులు ఉన్నాయి. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 కోసం మొత్తం 277 మంది ఆటగాళ్లు వేలానికి అందుబాటులో రాగా.. ఇందులో 67 మంది ఆటగాళ్లను మాత్రమే ఆయా జట్లు కొనుగోలు చేశాయి. ఇందులో 23 మంది విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. ఫ్రాంచైజీలు ప్లేయర్ల కోసం రూ.40.8 కోట్లు ఖర్చు చేశాయి. 2023 సీజన్‌లో ముంబయి ఇండియన్స్ టైటిల్ నెగ్గా.. 2024లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టైటిల్‌ను ఎగరేసుకొని పోయింది. ఈ సీజన్‌లో ఏ జట్టు ట్రోఫీని నెగ్గుతుందో చూడాల్సిందే. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. రెండు, మూడో స్థానాల్లో ఉన్న జట్లు ఎలిమినేటర్ ఆడాల్సి ఉంటుంది.

# స్మృతి పెళ్లి వివాదంతో సంబంధం లేదు.. ప్రకటించిన లేడీ కొరియోగ్రాఫర్లు

న్యూఢిల్లీ: మహిళా క్రికెటర్ స్మృతి మంధానామ్యూజిక్ కంపోజర్ పలాశ్ ముచ్చల్ పెళ్లి ఆగిపోయిన విషయం తెలిసిందే. స్మృతి తండ్రి ఆస్పత్రిలో చేరడంతో.. అకస్మాత్తుగా పెళ్లి నిలిపివేశారు. అయితే ఓ కొరియోగ్రాఫర్‌ను పలాశ్ చీట్ చేసినట్లు ఆరోపణలు రావడంతో పెళ్లి ఆగిపోయి ఉంటుందని ఊహాగానాలు వినిపించాయి. సోషల్ మీడియాలో పలువురు అమ్మాయిల పేర్లు కూడా వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో నందికా ద్వివేది, గుల్నాజ్ అనే ఇద్దరు కొరియోగ్రాఫర్లు పబ్లిక్ స్టేట్మెంట్ జారీ చేశారు. తమపై వస్తున్న ఆరోపణలు నిరాధారమైనవన్నారు. డ్యాన్సర్ నందిక తన ఇన్‌స్టాగ్రామ్‌లో దీనిపై వివరణ ఇచ్చింది. స్మృతి మంధానా, పలాశ్ ముచ్చల్ మ్యారేజ్ వివాదంతో తనకు సంబంధం



లేదని చెప్పింది. ఒకరి రిలేషన్‌ను దెబ్బతీసినట్లు వస్తున్న ఆరోపణలు అవాస్తవం అని ఆమె పేర్కొన్నది. తప్పుడు పుకార్లు తన మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీసినట్లు ఆమె పేర్కొన్నది.మరో కొరియోగ్రాఫర్ గుల్నాజ్ కూడా తనపై వస్తున్న ఆరోపణలకు కౌంటర్ ఇచ్చింది. స్మృతి, పలాశ్ పెళ్లి వాయిదా పడటానికి తనకు సంబంధం లేని అంశమని పేర్కొన్నది. సరిగా పెళ్లి రోజు ఉదయమే స్మృతి తండ్రి శ్రీనివాస్ మంధానా ఆరోగ్యం క్షీణించడంతో ఆస్పత్రిలో చేర్పించారు. పెళ్లిని వాయిదా వేశారు. ఆ తర్వాత రోజు పలాశ్ కూడా అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరాడు. తండ్రి ఆస్పత్రిలో చేరడంతో.. క్రికెటర్ స్మృతి తన ఇన్‌స్టా అకౌంట్‌లో ఉన్న పలాశ్ వీడియోలను డిలీట్ చేసింది.

# యవ్వనంగా, ముడతలు లేకుండా చర్మ సౌందర్యం కోసం ఇవి తినండి!



వయస్సు పెరుగుతున్న కొద్ది ముఖం మీద ముడతలు, మచ్చలు వస్తూ ఉంటాయి. అయితే ముఖం మీద ముడతలు, మచ్చలు పోయేలా అనేక సంప్రదాయ ఆహారాలు మన చర్మాన్ని రక్షించడానికి, వృద్ధాప్య లక్షణాలను నివారించడానికి దోహదం చేస్తాయి. మెరుస్తున్న చర్మాన్ని మనకు అందించి యాంటీ ఏజింగ్ ఆహారాలుగా ఉపయోగపడే ఆహారాల గురించి ప్రస్తుతం మనం తెలుసుకుందాం. ముఖం మీద ముడతలు తగ్గించే ఆహారాలలో బాదం బెస్ట్ ముఖం మీద ముడతలను తగ్గించి చర్మ ఆరోగ్యానికి దోహదం చేసే వాటిలో బాదంపప్పు ఒకటి. దీనిలో విటమిన్ ఈ ఉంటుంది. ఇది చర్మాన్ని సూర్యకాంతి నుండి రక్షించడంలోను, తేమగా ఉంచడంలోనూ దోహదం చేస్తుంది. ప్రతిరోజు బాదం పప్పు తినడం వల్ల చర్మ నిర్మాణం మెరుగుపడుతుంది. యంగ్ లుక్ కనిపిస్తుంది. పాలకూర తో చర్మ సౌందర్యం మెరుగుదల పాలకూర విటమిన్లతో పుష్కలంగా ఉంటుంది. ఇందులో విటమిన్ సి, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. ఇది కొల్లాజిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. మన చర్మాన్ని యవ్వనంగా ఉంచుతుంది. ఆహారంలో పాలకూరను చేర్చుకోవడం ద్వారా ముఖం మీద ముడతలు, మచ్చలు తగ్గి చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. పెరుగుతో సున్నితమైన చర్మం భారతీయ ఆహారాలలో ప్రధానమైన ప్రో బయోటిక్స్ తో నిండి ఉన్న ఆహారం. ఇందులో ఉండే లాభదాయకమైన బ్యాక్టీరియా మన జీర్ణక్రియకు దోహదం చేస్తుంది. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పెరుగును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల, స్పష్టమైన సున్నితమైన ముఖ చర్మం సొంతమవుతుంది. ఇది కూడా మన వయసును తగ్గిస్తుంది. ఇది కొల్లాజిన్ ఉత్పత్తికి దోహదం చేస్తుంది. ఇది మన ముఖం పైన ముడతలను తగ్గించి, యవ్వనంగా ఉండేలా చేస్తుంది. ప్రకాశవంతమైన, ఆరోగ్యవంతమైన చర్మం కోసం ఉసిరికాయ ఎంతగానో ఉపయోగపడుతుంది. చిలకడ దుంపలతో ఆరోగ్యకరమైన, అందమైన చర్మం చిలకడ దుంపలు బీటా కెరోటిన్ యొక్క మూలం. ఇది విటమిన్ ఏగా మారే యాంటీ ఆక్సిడెంట్. ఇది మన చర్మానికి మంచి పోషణను, రక్షణను ఇస్తుంది. మన ముఖం మీద ముడతలను, మచ్చలను తగ్గిస్తుంది. చిలకడ దుంపలను క్రమం తప్పకుండా తీసుకుంటే ఆరోగ్యకరమైన చర్మం సొంతమవుతుంది.‶ గోంగూర పచ్చడి తింటే వదిలిపెట్టరు! ఈ నేచురల్ ఫుడ్స్ తో చర్మ ఆరోగ్యం యవ్వనంగా ఉండాలనుకునేవారు ముఖం మీద ముడతలు, మచ్చలు లేకుండా నిగారింపుతో కూడిన చర్మాన్ని సొంతం చేసుకోవాలి అనుకునేవారు సహజ సిద్ధంగా ఉండే ఈ ఆహారాలను మీ ఆహారంలో భాగంగా చేసుకోండి. అద్భుతమైన చర్మ సౌందర్యాన్ని సొంతం చేసుకోండి.

# ఖాళీ కడుపుతో తేనె కలిపిన నిమ్మరసం తాగితే ఉంటుంది.. నా సామిరంగ



చలికాలంలో నిమ్మ రసం తాగడం మంచిదేనా? వేసవిలో అలసట, నీరసం వచ్చినప్పుడు ఓ గ్లాసు నిమ్మరసం తాగడం చాలా మంచిది. ఎముకలు కొరికే శీతాకాలంలో కూడా నిమ్మరసం తాగడం వల్ల శరీరానికి మేలు చేస్తుందా? లేక జలుము, న్యుమోనియా వంటి ఇబ్బందులు వస్తాయా? అనేది ఇప్పుడు తెలుసుకుందాం. ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో ఓ గ్లాసు గోరువెచ్చని నిమ్మరసం తాగడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అందులో కాసింత తెనే వేసుకుంటే ఇంకా బెటర్. ఈ అలవాటు శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపడం, జీర్ణక్రియను మెరుగుపరచడం, రోజంతా శరీరానికి కావాల్సినంత ఎనర్జీని ఇస్తుంది. శీతాకాలంలో జీర్ణక్రియ మందగించినప్పుడు– గోరువెచ్చని నీటిలో సగం నిమ్మకాయ రసం కలిపి తాగడం వల్ల శరీరంలోని అంతర్గత వ్యవస్థలు చురుకుగా మారతాయి. గోరువెచ్చని నీటిలో నిమ్మరసం కలిపి తాగడం వల్ల జీర్ణక్రియ వేగవంతమవుతుంది. తద్వారా పొట్ట కొవ్వు కూడా తగ్గుతుంది. నిమ్మకాయలో ఉండే సిట్రిక్ యాసిడ్ శరీరంలోని కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో సగం నిమ్మకాయ రసాన్ని గోరువెచ్చని నీటితో కలిపి తాగడం వల్ల పొట్ట చుట్టూ ఉన్న కొవ్వు తగ్గుతుంది. నిమ్మలో విటమిన్ సీ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ప్రతిరోజూ నిమ్మకాయను సరైన మోతాదులో ఆహారంలో చేర్చుకోవడం వల్ల జలుబు, గొంతు నొప్పి వంటి సమస్యలు దూరమవడమే కాకుండా పక్షవాతం, గుండె జబ్బులు రాకుండా సహాయపడుతుంది. నిమ్మ రసం ప్రధాన ప్రయోజనాల్లో ఒకటి– శరీరం నుండి విష పదార్థాలను మూత్రం ద్వారా బయటకు పంపడం. దీనివల్ల జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేయడమే కాకుండా, చర్మ కాంతి కూడా పెరుగుతుంది. ముఖ్యంగా ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు ముఖంపై ముడతలు, మొటిమలను తగ్గించడంలో సహాయపడతాయి. ఖనీలివతీవట ఃఎ నిమ్మకాయలో పొటాషియం అధికం. దీని రసాన్ని తాగడం వల్ల బీపీ కంట్రోల్ లో ఉంటుంది. అది పరిమితంగా ఉండాలి. ఓ మోతాదులో తీసుకోవాలి. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు నిమ్మరసాన్ని చక్కెర లేకుండా తీసుకోవాలి.' రాత్రిపూట నిమ్మ రసం తాగడం మంచిది కాదు. ఎందుకంటే ఇందులో ఉండే సైట్రిక్ యాసిడ్ జీర్ణవ్యవస్థపై కొంతవరకు ప్రభావం చూపుతుంది. అది ఎసిడిటీకి దారితీయవచ్చు. పంటి సమస్యలు ఉన్నవారు దీన్ని తీసుకునేటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించాలి. నిమ్మలోని ఆమ్లం.. దంతాల ఎనామెల్‌ను బలహీనపరుస్తుంది. కాబట్టి స్ట్రా ఉపయోగించి తాగడం మంచిది.



# రోజంతా కళ్లద్దాలతో ఉంటున్నారా.. ఇది తెలుసుకోవాల్సిందే..!!



కళ్లు. మనకు ప్రపంచాన్ని చూపించేవి. మన శరీరంలోని సున్నితమైన అవయవాల్లో కీలకమైనది. కంటి పైన ప్రత్యక్షంగా.. పరోక్షంగా అనేక శారీరక లక్షణాలు ప్రభావితం చూపుతాయి. కంటి పరీక్ష ద్వారా కొన్ని సమస్యల లక్షణాలను గుర్తించ వచ్చు. మధుమేహం, లివర్ వంటి సమస్యలు సైతం కంటిని ప్రభావితం చేస్తాయి. అయితే, కంప్యూటర్లు.. స్క్రీనింగ్ కు అలవాటు పడిన వారికి కంటి సమస్యలు ఎక్కువగా ఉంటున్నాయి. కాంటాక్ట్ లెన్సులు, కళ్లద్దాలు అలవాటుగా మరిపోయాయి. మరి.. రోజంతా కళ్లదాలతో ఉంటే ఏం జరుగుతుంది.. ఏం చేయాలో నిపుణులు సూచిస్తున్నారు. కంటి ఆరోగ్యం చాలా అవసరం. ఏ చిన్నపాటి నిర్లక్ష్యం చేసినా చూపు దెబ్బ తింటుంది. కంటి విషయంలో అనేక అపోహలు ఉన్నాయి. తక్కువ వెలుతురులో చదివితే చూపు తగ్గిపోతుందని చాలా మంది అనుకుంటుంటారు. ఇది వాస్తవం కాదు. మనక వెలుతురులో చదవడం వల్ల కళ్లు అలసిపోయినట్లు అనిపించవచ్చు, కానీ అది హానికరం కాదు. పుస్తకం మీద నేరుగా వెలుతురు పడేలా లైటును అమర్చుకొని చదువుకోవడం మంచిందని సూచిస్తున్నారు. ఆరోగ్యకరమైన కంటి చూపును నిర్వహించడానికి శరీరానికి విటమిన్ ఎ చాలా అవసరం. క్యారెట్లలో ఈ పోషకం అధిక మొత్తంలో ఉంటుంది. ఆకుకూరలు, ముదురు రంగు కూరగాయలు, పాలు, చేపలు వంటి అనేక వనరుల ద్వారా పొందవచ్చు. కాంటాక్ట్ లెన్సులు లేదా కళ్లద్దాలను రోజంతా పెట్టుకోవటం మంచిది కాదని, దీంతో కళ్లు వాటికి అలవాటు పడిపోతాయనేది మరికొందరి అపోహ. ఇందులో ఏ మాత్రం నిజం లేదంటున్నారు నిపుణులు. ! ఇక..హ్రస్వదృష్టి , దూరదృష్టి , ఆస్టిగ్మాటిజం లేదా ప్రెస్బియోపియాను సరిచేయడానికి ధరించే కళ్లద్దాలు కళ్లను బలహీనపరచవని ప్రముఖ అధ్యయనం పేర్కొంది. మామూలుగా వయసు మీద పడటం, జబ్బుల మూలంగానో కంటి అద్దాల పవర్ మారుతుంటుంది. కంటి సమస్య ఉంటే నిర్దిష్ట కాలంలో పరీక్షలు తప్పనిసరి. తప్పు కళ్లద్దాలు, లెన్సులతో చూపు తగ్గటం, కళ్లు దెబ్బతినటం వంటి ముప్పులేవీ ఉండవని పేర్కొంటున్నారు. సరైన కళ్లద్దాలు ధరించడం వల్ల కూడా కంటి ఒత్తిడి తగ్గుతుందని వెల్లడించారు. అదే పనిగా కంప్యూటర్ వైపు చూడటం కళ్లకు ప్రమాదకరమని ఇంకొందరు భావిస్తుంటారు. అయితే ఇది నిజం కాదని, స్క్రీన్?వైపు గంటలకొద్దీ చూడటం వల్ల కళ్లు అలసిపోవటం, ఒత్తిడికి లోనవటం సహజమే గానీ చూపేమీ దెబ్బతినదని నిపుణులు అంటున్నారు. అయితే, ఎక్కువసేపు కంప్యూటర్ ముందు కూర్చోవాల్సి వస్తే ప్రతి 20 నిమిషాలకు ఒకసారి 20 సెకండ్ల పాటు 20 అడుగుల దూరంలోని దృశ్యాలను చూడటం అలవాటు చేసుకోవాలి. అయితే, చూపు మసకబారటం, కంటి నొప్పి, మిరుమిట్లు గొలిపే కాంతులు మెరవటం వంటి లక్షణాలు కనబడితే వెంటనే డాక్టర్?ను సంప్రదించాలని నిపుణులు సూచిస్తున్నారు.

# 'హెయిర్ గ్రోత్ లడ్డూ'.. ఇలా చేస్తే జుట్టు వద్దన్నా పెరుగుతుంది..!



జుట్టు మీద ఆసక్తి లేనివారు ఉండరు. జుట్టును రకరకాలుగా స్టైలిష్ గా కటింగ్ చేసుకుని మురిసిపోతుంటారు. జుట్టు మీద ఆసక్తి ఈ మధ్య కాలంలో ఆడవారితోపాటు మగవారిలోనూ పెరిగింది. అయితే ఇటీవలికాలంలో హెయిల్ ఫాల్ సమస్య అందరినీ ఇబ్బంది పెడుతోంది. మారుతున్న జీవనశైలి, ఒత్తిడి, ఆహారపు అలవాట్లు.. ఇలా అనేక కారణాల వల్ల జుట్టు ఊడిపోవడం అనేది జరుగుతూ ఉంటుంది. అయితే హెయిర్ ఫాల్ ను తగ్గించుకునేందుకు రకరకాల షాంపోలు, ఇతర క్రీమ్ లు వాడుతుంటారు. దానివల్ల ఇంకా జుట్టు ఊడిపోతుందని బాధపడుతుంటారు. అయితే అలాంటి వారికోసం ఇంట్లోనే సహజసిద్ధంగా తయారు చేసిన లడ్డూలు.. ఇప్పుడు హెయిర్ గ్రోత్ ను ఆపేస్తున్నాయి. అదే బెల్లం నువ్వులతో చేసిన నువ్వుల లడ్డూ. ఇది టేస్టీగా ఉండటమే కాకుండా.. శరీరానికి మంచి పోషణ, శక్తిని కూడా అందిస్తుంది. మరిన్ని కనుగొనండి బెల్లం బెల్లంతో బ్రేకింగ్ న్యూస్ అప్‌డేట్స్ భారతీయ ప్రయాణం భారతదేశ చరిత్ర జీవనశైలి వార్తల సేవలు ం ఇక ఈ లడ్డూ తయారీకి కావాల్సిన పదార్థాలు చూస్తే.. నువ్వులు 5 టీస్పూన్లు, గసగసాలు 5 టేబుల్ స్పూన్లు, బెల్లం రుచికి తగినంత తీసుకుని పక్కన పెట్టుకోవాలి. ఇక లడ్డూ తయారు చేసే విధానం ఓసారి చూస్తే.. నువ్వులు, గసగసాలను ఓ పెనం మీద పోసి బాగా వేయించుకోవాలి. ఆ తర్వాత ఆ మిశ్రమాన్ని బెల్లంతో కలిపాలి. ఆ మిశ్రమాన్ని పొడిలా గ్రైండింగ్ చేసుకోవాలి. తర్వాత ఆ పొడిని లడ్డూలా ఉండలుగా చుట్టుకోవాలి. అంతే హెల్తీ అండ్ టేస్టీ నువ్వుల లడ్డూలు రెడీ అయినట్లే.. ఈ నువ్వుల్లో ఉన్న కాల్షియం, జింక్, విటమిన్ ఈ లాంటి ఎన్నో పోషకాలు జుట్టు బలంగా ఉండేందుకు తోడ్పడతాయి. అలాగే ఆరోగ్యానికీ ఇవి చాలా మంచిది. జుట్టు పొడుగ్గా బాగా పెరుగుతుంది.

# ఈ చలికాలంలో వేడివేడి "వాము చారు" తింటే మామూలుగా ఉండదు..!



చలికాలం ప్రారంభం అయ్యింది. ఈ చల్లని వాతావరణంలో వేడివేడి అన్నంతో పాటు ఘుమఘుమలాడే వాము చారు కలిపి తింటుంటే ఆ టెస్టే వేరు. రోజూ చేసే సాధారణ చారులకు భిన్నంగా ఉండే ఈ ప్రత్యేక వాము చారు రుచితో పాటు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుందని అంటున్నారు. జలుబు, దగ్గు, గొంతు సమస్యలు వంటి శీతాకాలపు ఇబ్బందులను తగ్గించడంలో వాము కీలక పాత్ర పోషిస్తుంది. అందుకే ఈ చారుకి చిన్నారుల దగ్గర నుంచి పెద్దల వరకు అందరూ ఇష్టంగా తింటుంటారు. కాగా వాము సహజంగా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. చలికాలంలో ఎక్కువగా వచ్చే జలుబు, గొంతు ఇన్‌ఫెక్షన్లను తగ్గించడంలో ఇది సహాయ పడుతుంది. తక్కువ సమయంలో తయారయ్యే ఈ చారు, వెచ్చదనాన్ని ఇచ్చే లక్షణం వల్ల ఈ చలికాలంలో మంచిగా ఉపకరిస్తుంది. రోజూ టమాటా చారు, పప్పు రసం వండుతూ విసుగు చెందిన వారికి ఇది ఒక మంచి ప్రత్యామ్నాయంగా నిలుస్తోంది. వడలు, పప్పు వడలు లేదా బజ్జీలతో కూడా ఈ చారు ఒక మంచి కాంబినేషన్ అవుతుంది. ఈజీగా ఈ రెసిపీ ఎలా తయారు చేయాలో మీకోసం ప్రత్యేకంగా.. మరిన్ని కనుగొనండి వాము భారతదేశం వార్తలు ఆటోమొబైల్ వార్తల సేవలు జ్యోతిష్య సేవలు' వాము చారు తయారీకి కావలసిన పదార్థాలు.. వాము పొడి కోసం అవసరమైనవి : వాము –½ టేబుల్ స్పూన్. " ధనియాలు – 1 టేబుల్ స్పూన్ జీలకర్ర – 1 టీస్పూన్ ఎండుమిర్చి – 2 " చారు కోసం అవసరమైనవి : నూనె – 2 టేబుల్ స్పూన్లు మెంతులు – 2 చిటికెలు ఆవాలు – 1 టీస్పూన్ జీలకర్ర –½ టీస్పూన్ వెల్లుల్లి – 4–5 రెబ్బలు (కొద్దిగా నూరినవి) పచ్చిమిర్చి – 3 కరివేపాకు – కొద్దిగా చింతపండు – 30 గ్రాములు (లేదా ఒక కప్పు రసం) పసుపు –¼ టీస్పూన్ ఉప్పు – తగినంత నీరు – అవసరానికి తగ్గట్టు ½ లీటర్ వరకు)




# పాన్ ఇండియా స్టార్ యాక్షన్ తో బరిలోకి!




: పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో 'స్పిరిట్' మొదలైన సంగతి తెలిసిందే. తాజాగా ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలైంది. డార్లింగ్ ప్రభాస్ కూడా గురువారం నుంచి సెట్స్ కు వెళ్తున్నాడు. దీనిలో భాగంగా తొలి రోజే యాక్షన్ సీక్వెన్స్ తో ప్రభాస్ చిత్రీకరణ మొదలు పెట్టారు. ప్రత్యేకంగా సిద్ధం చేసిన ఓ భారీ సెట్ లో ఈ యాక్షన్ సన్నివేశం షూటింగ్ జరుగుతోంది. ఈ భారీ సెట్ లోనే కొన్ని రోజులు పాటు నిర్విరామంగా ఈ సన్నివేశం చిత్రీకరించనున్నారుట. సినిమా ప్రారంభమైన కొన్ని నిమిషాలకే వచ్చే యాక్షన్ సన్నివేశం అట ఇది. పోలీస్ కటౌట్ పీక్స్ లోనే: ఈ నేపథ్యంలో సెంటిమెంట్ గా భావించి సందీప్ ఈ సన్నివేశంతోనే షూటింగ్ మొదలు పెట్టినట్లు చెబుతున్నారు. ఇందులో ప్రభాస్ పవర్ ఫుల్ పోలీస్ పాత్ర పోషిస్తోన్న సంగతి తెలిసిందే. పోలీస్ వ్యవస్థనే శాషించే రేంజ్ లో ఆ రోల్ ఉంటుందని అంటున్నారు. సాధారణ హీరోనే సందీప్ ఓ రేంజ్ లో లేపుతాడు. అలాంటి ప్రభాస్ లాంటి స్టార్ పోలీస్ పాత్ర అంటే ఇంకే రేంజ్ లో ఉంటుందో చెప్పాల్సిన పనిలేదు. ప్రభాస్ పాత్రపై అభిమానుల్లోనూ భారీ హైప్ ఉంది. ఈ పాత్రకు సంబంధించి సందీప్ ఇప్పటికే కొన్ని రకాల హింట్స్ కూడా ఇచ్చేసాడు. రెండు రకాల రేర్ డ్రగ్స్ కలిపి కొడితే? ఎలా ఉంటుందో? ప్రభాస్ రోల్ అంత కిక్ ఇస్తుందన్నాడు. దీంతో 'అర్జున్ రెడ్డి' , 'యానిమల్' చిత్రాల్లో ఆ రెండు పాత్రలకు పదింతలు మించి ప్రభాస్ రోల్ ఉంటుందని ఓ అంచనాకి వచ్చేసారు ఫ్యాన్స్. సందీప్ కథల్లో భారీ డైలాగు..పవర్ ఫుల్ పంచ్ లుండవు. హీరో కి ఓ కొత్త యాటిట్యూడ్ ని ఆపాదించి ఊచకోత కోయడమే అన్నట్లు సాగుతుంది. దీంతో తొలి షెడ్యూల్ కోసమే ప్రభాస్ కాఖీ దుస్తులు ధరించినట్లు తెలుస్తోంది. ఇంతవరకూ ప్రభాస్ ఏ సినిమాలోనూ పోలీస్ పాత్రలు పోషించలేదు.వెనక్కి తగ్గే నటి కాదు: సినిమాల్లో యాక్షన్ స్టార్ గా కనిపించాడు గానీ..యూనిఫాం ధరించి ప్రత్యర్థుల తాట తీసేలా కనిపించలేదు. ఈసారి ఆ బాధ్యత తీసుకుంటున్నాడు. ఇందులో ప్రభాస్ కి జోడీగా బాలీవుడ్ నటి త్రిప్తీ డిమ్రి నటిస్తోన్న సంగతి తెలిసిందే. మరి ఆమె పాత్ర ఎలా ఉంటుంది అన్నది ఆసక్తికరం. సందీప్ తన సినిమాల్లో హీరోయిన్ అంటే కేవలం బొమ్మ మాత్రమే కాదంటాడు. నటిగా అన్ని రకాలుగా ఆమె పాత్రను హైలైట్ చేస్తుంటాడు. వీలైనంత వరకూ హీరోయిన్ లో బోల్డ్ యాంగిల్ ని హైలైట్ చేసే ప్రయత్నం చేస్తుంటాడు. త్రిప్తీ డిమ్రి ఆ విషయంలో ఎక్కడా తగ్గే నటి కాదు.

# బిగ్ బాస్ 9.. హౌస్ లో అత్నొచ్చాడు ఫుల్ ఎనర్జీ నింపేశాడు..!

బిగ్ బాస్ సీజన్ 9లో ఆఖరి కెప్టెన్సీ కోసం కంటెండర్స్ ని ఇదివరకు సీజన్లలో స్ట్రాంగ్ కంటెస్టెంట్స్ ని తీసుకొచ్చారు. ఒక్కసారి మళ్లీ ఓల్డ్ సీజన్ కంటెస్టెంట్స్ ని హౌస్ లో చూసి బిగ్ బాస్ ఆడియన్స్ అంతా కూడా ఖుషి అయ్యారు. ఐతే వచ్చిన వారిలో బిగ్ బాస్ సీజన్ 4 టాప్ 3 కంటెస్టెంట్ సోహైల్ తన మార్క్ ఎంటర్టైనింగ్ తో అలరించాడు. అటు హౌస్ లో ఉన్న కంటెస్టెంట్స్ తో పాటు తన టైమింగ్ తో ఆడియన్స్ ని మెప్పించాడు. సోహైల్ ని ఆట పట్టించాలని బిగ్ బాస్ కూడా.. ముఖ్యంగా హౌస్ లోకి వెళ్లిన సోహైల్ హౌస్ మేట్స్ అందరితో మాట్లాడాడు. ఆ తర్వాత వాళ్ల కోసం చికెన్ కేజీ, రెండు మిల్క్ ప్యాకెట్స్, ఒక కాఫీ పౌండర్ ని ఇవ్వమని బిగ్ బాస్ రిక్వెస్ట్ చేశాడు. బిగ్ బాస్ కి ఆర్డర్ వేస్తున్నట్టుగా చేస్తూ యాక్షన్ ఒకటి చేస్తూ రిక్వెస్టింగ్ మోడ్ లో మాటలు చెప్పాడు. అది గమనించిన హౌస్ మేట్స్ ఫుల్లుగా నవ్వుకున్నారు. ఐతే సోహైల్ ని ఆట పట్టించాలని బిగ్ బాస్ కూడా డిసైడ్ అయ్యాడు. అందుకే హౌస్ లోకి బొమ్మ చికెన్, మిల్క్ ప్యాకెట్, కాఫీ పౌడర్ బొమ్మలు పంపించాడు. అది చూసి హౌస్ మేట్స్ అంతా నవ్వుకున్నారు. మరోసారి సోహైల్ బిగ్ బాస్ ని రిక్వెస్ట్ చేయగా ఈసారి నిజంగానే మిల్క్ ప్యాకెట్స్, చికెన్, కాఫీ పౌడర్ పంపించారు. ఐతే స్టోర్ రూం లోకి ముందు వెళ్లిన తనూజ, రీతు కాఫీ పౌడర్ ని దాచేసుకుంటారు. ఐతే అలా దాచేసిన కాఫీ పౌడర్ ని బిగ్ బాస్ సోహైల్ కి హింట్ ఇచ్చి తీసుకోమంటాడు. అలా హౌస్ లోకి వచ్చిన ఎక్స్ కంటెస్టెంట్స్ అందరి కన్నా సోహైల్ వచ్చి తను కూడా ఈ సీజన్ హౌస్ మేట్ అనుకునేలా సరదాగా ఆటలు ఆడాడు. సోహైల్ హౌస్ లో చేసిన హంగామా ఇటు ఆడియన్స్ ని.. ఇక ఇచ్చిన టాస్క్ లో



సంజన, రీతూలను గెలిపించాలని సోహైల్ ఆట కూడా లైట్ తీసుకున్నాడు. ఫైనల్ గా తన ద్వారా సంజన, రీతూలను ఫైనల్ కెప్టెన్సీ కంటెండర్స్ ని చేశాడు. సోహైల్ హౌస్ లో చేసిన హంగామా ఇటు ఆడియన్స్ ని కూడా అలరించింది. సీజన్ 4లో తనకు తానుగా సూట్ కేస్ తీసుకుని వెళ్లిన సోహైల్ తాను ఎలిమినేట్ అవ్వలేదు ఎప్పుడైనా బిగ్ బాస్ హౌస్ లోకి రావొచ్చంటూ చెప్పడం బిగ్ బాస్ లవర్స్ ని మెప్పించింది. మొత్తానికి హౌస్ లో సోహైల్ అటు హౌస్ మేట్స్ తో పాటు ఆడియన్స్ ని ఎంటర్టైన్ చేశాడు. వెళ్తూ వెళ్తూ హౌస్ లో ఉన్న ఈ చివరి రెండు మూడు వారాలు ఎంజాయ్ చేయండి. బిగ్ బాస్ వల్లే తాను ఇప్పుడు ఇక్కడ ఉన్నాను. తప్పకుండా అందరు ఎవరికి వారు బెస్ట్ ఇవ్వండంటూ సోహైల్ హౌస్ మేట్స్ కి సజెషన్ ఇచ్చాడు.



# బాక్సాఫీస్ లెక్కలు మార్చిన 'గురువారం'.. రామ్ నమ్మకం గెలిచింది!

సాధారణంగా పెద్ద సినిమాలకు శుక్రవారం సెంటిమెంట్ ఉంటుంది. కానీ కంటెంట్ మీద నమ్మకం ఉంటే ఏ వారం వచ్చినా బాక్సాఫీస్ బద్దలవుతుందని 'ఆంధ్ర కింగ్ తాలూకా' నిరూపించింది. రామ్ పోతినేని కెరీర్ లో ఎంతో ప్రతిష్టాత్మకంగా వచ్చిన ఈ చిత్రం, విడుదలకు ముందే క్రియేట్ చేసిన బజ్ ను నిలబెట్టుకుంది. వీక్ డే గురువారం రిలీజ్ అనే చిన్నపాటి రిస్క్ ను కూడా దాటుకుని, ఇప్పుడు బాక్సాఫీస్ రేసులో దూసుకెళ్తోంది. తొలి ఆట నుంచే వినిపిస్తున్న పాజిటివ్ టాక్ సినిమా రేంజ్ ను పెంచేసింది. మౌత్ టాక్ మహిమ మాస్ సినిమాలతో విసిగిపోయిన ఆడియన్స్ కు, ఈ సినిమా ఒక ఫ్రెష్ బ్రీజ్ లా అనిపించింది. కేవలం ఫ్యాన్స్ మాత్రమే కాదు, సామాన్య ప్రేక్షకులు కూడా థియేటర్లకు క్యూ కడుతున్నారు. బుక్ మై షోలో టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడవ్వడం, ఈవినింగ్ షోలకు హౌస్ ఫుల్ బోర్డులు పడటం చూస్తుంటే.. ఈ సినిమా లాంగ్ రన్ లో గట్టిగానే నిలబడేలా ఉంది. మౌత్ టాక్ స్ప్రెడ్ అవ్వడం ఈ సినిమాకు ప్రధాన ఆయుధంగా మారింది. అందరి దృష్టిని ఆకర్షిస్తున్న ప్రధాన అంశం ఓవర్సీస్ వసూళ్లు. ఈ మధ్య కాలంలో అక్కడ మార్కెట్ లిమిటెడ్ గా కనిపించింది. కానీ రామ్ ఈసారి ఆ గీతను చెరిపేశాడు. నార్త్ అమెరికాలో కేవలం ప్రీమియర్స్ ద్వారానే 250 వేల డాలర్లకు పైగా వసూలు చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఇది రామ్ కెరీర్ లోనే ఆల్ టైమ్ రికార్డ్. గతంలో 'స్కంద'కు వచ్చిన ఓపెనింగ్స్ కంటే ఇది చాలా ఎక్కువ. క్లాస్ ఆడియన్స్ ను థియేటర్లకు రప్పించడంలో రామ్ సక్సెస్ అయ్యాడని ఈ నంబర్స్ చెబుతున్నాయి. ఈ విజయానికి మూలస్తంభం మాత్రం రామ్ నటన అనే చెప్పాలి. ఇన్నాళ్లు చూసిన రామ్ వేరు, ఈ సినిమాలో కనిపిస్తున్న 'సాగర్' వేరు. పాత్రలో పరకాయ ప్రవేశం చేసి, అభిమానుల గుండెల్లోతుల్లోకి చొచ్చుకుపోయేలా నటించాడు. రామ్ కెరీర్ లోనే ఇది బెస్ట్ పెర్ఫార్మెన్స్ అని క్రిటిక్స్ ప్రశంసిస్తున్నారు. స్టార్ డమ్ పక్కన పెట్టి, కథను నమ్మి చేసిన ఈ ప్రయోగం ఆయనకు మంచి ఫలితాన్ని ఇచ్చింది. మైత్రీ మూవీ మేకర్స్ జడ్జిమెంట్ మరోసారి నిజమైంది. రొటీన్ కమర్షియల్ హంగులు కాకుండా, కాన్సెప్ట్ ఓరియెంటెడ్ కథతో కూడా కమర్షియల్ హిట్టు కొట్టొచ్చని నిరూపించారు. కథలోని ఎమోషన్, రామ్ నటన, నిర్మాణ విలువలు అన్నీ పర్ఫెక్ట్ గా కుదిరాయి. అందుకే వీకెండ్ రాకముందే సినిమాకు హిట్ కళ వచ్చేసింది. శుక్రవారం బుకింగ్స్ గురువారం నాడు మొదలైన ఈ జాతర, వీకెండ్ పూర్తయ్యేసరికి భారీ వసూళ్లతో సరికొత్త రికార్డులను సృష్టించే అవకాశం పుష్కలంగా ఉంది. చూడాలి మరి బాక్సాఫీస్ లెక్కలు ఎంతవరకు వెళతాయో.




# ఎన్టీఆర్ తో ముందెవరు..?



: దేవర తో ఫ్యాన్స్ ని సాటిస్ఫై చేసినా కూడా తను సంతృప్తి చెందని ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ తో చేస్తున్న సినిమాతో ఫ్యాన్స్ ఆకలితో పాటు తన ఆకలి తీర్చాలని చూస్తున్నాడు. కె.జి.ఎఫ్, సలార్ సినిమాలతో తనకంటూ ఒక సెపరేట్ మార్క్ ఏర్పాటు చేసుకున్నాడు ప్రశాంత్ నీల్. ఈ క్రమంలో తారక్ తో చేస్తున్న సినిమా నేషనల్ కాదు ఇంటర్నేషనల్ లెవెల్ లో ఇంపాక్ట్ చూపిస్తుందని అంటున్నారు. మైత్రి మూవీ మేకర్స్ అయితే ఎన్టీఆర్, నీల్ సినిమా గురించి ఇస్తున్న హైప్ ఐతే నెక్స్ట్ లెవెల్ లో ఉంది. త్రివిక్రమ్, ఎన్టీఆర్ మైథాలజీ మూవీ.. ఐతే ప్రశాంత్ నీల్ తర్వాత ఎన్టీఆర్ అసలైతే త్రివిక్రమ్ తో సినిమా చేయాల్సి ఉంది. హారిక హాసిని బ్యానర్ లో త్రివిక్రమ్, ఎన్టీఆర్ ఒక మైథాలజీ మూవీతో రాబోతున్నారు. ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ ఆల్రెడీ మొదలైంది. ఐతే ఎన్టీఆర్ తో సినిమా రేసులో కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్ కూడా ఉన్నాడు. ప్రస్తుతం సూపర్ స్టార్ రజనీకాంత్ తో జైలర్ 2 సినిమా చేస్తున్న నెల్సన్ నెక్స్ట్ ఎన్టీఆర్ సినిమానే చేయబోతున్నాడు. ఈ సినిమాను సితార ఎంటర్టైన్మెంట్స్ నిర్మిస్తుందని తెలుస్తుంది. ఐతే త్రివిక్రమ్, నెల్సన్ ఇద్దరిలో ఎన్టీఆర్ ఎవరి సినిమా ముందు మొదలు పెడతాడన్నది సస్పెన్స్ గా ఉంది. జైలర్ 2 షూటింగ్ జరుపుకుంటుంది. ఆ సినిమా పూర్తి కాగానే తారక్ సినిమా పనులు స్టార్ట్ చేయాలని ఫిక్స్ అయ్యాడు నెల్సన్. చేయాలని తారక్ చూస్తున్నాడట. రెండు సినిమాలను పార్లర్ షూట్ చేసేలా సర్ధుబాటు చేస్తున్నాడట. నెల్సన్ సినిమాకు ఏడాది టైం ఇచ్చి రిలీజ్ చేసేలా ప్లాన్ ఉండగా గురూజీ తో చేస్తున్న మైథాలజీ సినిమాకు కాస్త ఎక్కువ టైం ఇవ్వాలని చూస్తున్నాడు ఎన్టీఆర్. మరి ఈ ఇద్దరి దర్శకుల్లో ఎన్టీఆర్ ముందెవరితో సినిమా షురూ చేస్తాడన్నది చూడాలి. ప్రస్తుతం స్టార్ సినిమాలన్నీ పాన్ ఇండియా రిలీజ్ లు అవుతున్నాయి. ఎన్ టీ ఆర్ కూడా నీల్ సినిమాతో తన బాక్సాఫీస్ స్టామినా ప్రూవ్ చేసుకోవాలని చూస్తున్నాడు. ఆ సినిమా ఇచ్చిన పుష్ తోనే నెక్స్ట్ నెల్సన్, త్రివిక్రమ్ సినిమాలు ప్లాన్ చేస్తున్నాడు తారక్. సో తారక్ ఫ్యాన్స్ కి అయితే రాబోతున్న 3 సినిమాలు ఫుల్ మీల్స్ పక్కా అని చెప్పొచ్చు.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**